ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 14993

ఉదయం ★★

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం. 18 4-00
(100 అం. 12 నెలలు ,, 8-00
కంపెనీలు, బిండర్లు, కోర్టు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	సాధారణంగా
సంవత్సరానికి	రు 28-00	రు. 23-00
అర సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 278 :: సికిందరాబాద్, 11.7.1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

File Copy
Dept. of Information and Public Relation, Hyd. A.P.
110112

'యుద్ధ విరమణ రేఖ ఉల్లంఘనను సహించబోము'

కాశ్మీర్ పై కన్నువేసిన దురాశాపరులకు భారత రక్షణ మంత్రి శ్రీ మీనన్ హెచ్చరిక

ఒక్క అంగుళం మేర భూభాగాన్ని కూడా ఇండియా వదలుకోదని ప్రకటన

బొంబాయి, జులై 10

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి ఉల్లంఘనను ఇండియా ఎంత మాత్రము సహించబోదని, కాశ్మీర్ పై కన్నువేసే దురాశాపరులకు ఎప్పుడు, ఏ రూపంలో, ఏ తీరున, ఏ మోతాదులో జవాబుచెప్పాలో ఆ విధంగానే భారత ప్రజ, ప్రభుత్వము ఒక్కటిగా జవాబు చెప్పితీరుతుందని భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు హెచ్చరించారు.

బొంబాయి పురజనులు ఏర్పాటు చేసిన "కాశ్మీర్ పంథం" అధ్యయన సర్కిల్ జహాంగీర్ హాలులో యీ సాయంత్రం జరిగిన బహిరంగ సభలో శ్రీ మీనన్ పై విధంగా ప్రకటించారు.

యుద్ధం మానివేసిమీదకు తెచ్చి పెడితేనా, యితరత్రా అన్నివిధాల దేశభద్రతను సంరక్షించు కోడానికి ప్రయత్నిస్తాం. ఇక యుద్ధమే తప్పని పరిస్థితిగుంటే, దురాశా పరులను సరిహద్దులు అవలకుతరిమికొట్టేదాకా ఎతి నకత్తి దించేదిలేదు" అని శ్రీ మీనన్ ఉద్రేక పూరితంగా హెచ్చరించారు

శ్రీ మీనన్ యీ సభలో మొత్తం 45 నిముషాలు మాటాడారు.

శ్రీ మీనన్ తమ ప్రసంగంలో యింకా యీ విధంగా అన్నారు:

"ఒక్క అంగుళం భారతభూమిని గూడా ఒరులకు దత్తంచేయడాన్ని భారత రాజ్యాంగం అంగీకరించదు అది రాష్ట్రపతియేగానీ, ప్రధాని నెహ్రూయేగాని ఎవరైనావరే ఒక్క అంగుళం భూమినీ గూడా పరులకు వప్పగించుటను భారత ప్రజలు సహించరు. రాజ్యాంగాన్ని సవరించినా సరే, ఎవరైనా భారత భూభాగాన్ని పరులపరం చేయ ప్రయత్నించుటను గూడా భారత ప్రజ ఆమోదించదు."

కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి కావలివైపు, పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌లో జరుపుతున్న సైనిక నన్నాహాలను గురించి శ్రీ మీనన్ ప్రత్యేకంగా పేర్కొనలేదు

యుద్ధ విరమణ శ్రేణి దాటి యెవరేనా ఇవతలకు వస్తే వారికి తగురీతి "ఉపచారం" చేయడానికి భారత సైన్యం సంసిద్ధంగా వుంటుంది వచ్చే వారు నిరాయుధులుగా వస్తే జిల్లాలో నిర్బంధింపబడి, తిరిగి యథా స్థానానికి వెళ్ళేటు జేస్తాం.

ఆయుధాలు పట్టుకొని వచ్చేవారికి తుపాకి గుండ వర్షతి ద్వనులతో సత్కరిస్తాం; అంతేగాని ఒక్క అంగుళం భూమిని గూడా మనం వదలుకొనేది లేదు అని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

కాశ్మీర్ యుద్ధ విరమణకు దారి చేసిన భద్రతా మండలి తీర్మానము నాటి పరిస్థితులను, ఆ తీర్మానాంశాలను శ్రీ మీనన్ పునశ్చరణ చేశారు. ఆతీర్మానం రెండు విభాగాలుగా ఉన్నది. అందులో మొదటి భాగము కొన్ని పరతులకు కింద పాకిస్తాన్ సేనల, ఉపసంహరణ జరగాలని, ఉన్నది. అది అమలు జరుగకుండానే తీర్మానం రెండవ భాగం అమలులోకి రాజాలదు. పాకిస్తాన్ సైన్యాలను ఉపసంహరించకపోగా, యుద్ధ వ్యగల్భాలు చేసూనే ఉన్నది. విధ్వంసక చర్యలను జరిపిస్తూనే ఉన్నది స్వేచ్ఛాయుత జనవాక్య సేకరణకు అవిధంగా అవరోధం కలిగిస్తూనే ఉన్నది. కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి భద్రతా మండలి తీర్మానంలో మూలంలిన 'జనవాక్య సేకరణ' అనేది అనేక మార్గాలలో ఇకటి మాత్రమే నని శ్రీ మీనన్ అన్నారు.

గొర్రెతోడేళ్ళు

పాకిస్తాన్ నాయకులు ప్రధాని నెహ్రూపదకు పద్నెనుమంది గొర్రెతోలు కప్పుకున్న గొర్రెలులాగా వస్తే వారిపారు కాని ఇక్కడనుండి వెళ్ళిపోవటంతోనే తోడేళ్ళ స్వరూపంలో బయటపడుతుంటారని విమర్శించారు

పాకిస్తాన్‌తో సైనిక సందులు జేరుకున్న దేశాలను ఆ సైనికకూటంలోకి లను ప్రలోభించి పాకిస్తాన్ ఇండియా పై మరోసారి దురాక్రమణ కుదిరేటట్లుగా పాకిస్తాన్‌కు సహాయం చేసిన దేశాలన్ని ఆ దర్శకు నైతిక బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ మీనన్ హెచ్చరించారు

సైనిక కూటంలోకల ద్వారా పాకిస్తాన్ తన సైనిక బలాన్ని పెంపొందించుకోగలుగుటవల్ల ఉపదేశాలు గిడ్డి బోకపోయినా ఇండియా అరిక్ష్యనసేదాని ప్రభావం వుండితీరుతుందన్నారు

మా విమానదళం కాశ్మీర్‌లో తిరిగి పోయినా అవాంతర పరిస్థితి నెదుర్కోడానికి అంబాలాలోనే ఉంటున్నది కాశ్మీర్‌లో తగినంతసైన్యమూ వుంది దురాక్రమణకు తలపడితే యిక పరిహారుల సందర్శనకు భారత దేశము, సైన్యము సిద్ధాయత్తమై ఉందని పాకిస్తాన్ పాలకులు గమనించాలని శ్రీ మీనన్ హెచ్చరించారు.

పలకు శ్రీ మంగళగాన్ వక్తృత్వ అధ్యక్షత వహించారు.

మహానది ప్రమాదం తప్పినట్లే

ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన

కటక్, జులై 10

మహానది వరదల వల్ల హీరాకుడ్ అనకటకు ప్రమాదం తప్పి పోయినట్లేనని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ యీ రాత్రి ప్రకటించారు.

కటక్ నగరానికి గూడా ప్రమాదం లేదని వారు ప్రకటించారు.

నగరాల్లో ఏ కడాన 'ఒక ప్రళయం' వస్తుందోనని భీతావహంలో మునిగినప్పటి ఆందోళనకు యిక అవకాశం లేదన్నారు.

వరదలవల్ల పటుజాతికి ప్రజలకు ప్రమాదం లేక పోయినా, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంవల్ల కటక్ పూరీ జిల్లాలలో వెలా ప్రాంతాలలో కటక్ నగరంలో పలె 'భద్రత' ఏర్పడిందని గట్టిగా చెప్పలేకున్నామన్నారు.

ఇంకా అనేక వాగులు కటలుతెగి ప్రమాదం లేకపోలేదు. కాబట్టి వెలా ప్రజలు అవాంతర పరిస్థితి నెదుర్కొడానికి తయారైవుండటమే మంచిదని ముఖ్యమంత్రి సలహా యిచ్చారు ప్రభుత్వం సర్వశక్తులా ప్రజలకు తోడ్పడుతుందన్నారు.

కాంగో నాయకుల శిఖరాగ్ర సభ

పార్లమెంటు సమావేశానికి ముందు జరగాలని కోరుతున్నట్లు సమితి ప్రతినిధి వివరణ

లియోపాల్డు విల్లి, జులై 10

కాంగో పార్లమెంటును సమావేశపరచడానికి ముందు కాంగో నాయకుల శిఖరాగ్ర సమావేశం జరగాలని గిజింగా, పోంబేలతో సహా పలువురు కాంగోనాయకులు పట్టుదలగా ఉన్నట్లు సమితి కార్యదర్శి ప్రతినిధి భారీ ప్రకటించారు

లియోపాల్డు విలీ విశ్వవిద్యాలయం ఆవరణలో కాంగో పార్లమెంటు సమావేశం జరుపుటకు అవసరమైన విస్తృత రక్షణ చర్యలను సమితి తీసుకుంటున్నది కాని పార్లమెంటు సమావేశానికి ముందే ఏదో ఒక తటస్థ ప్రాంతంలో కాంగో నాయకులందరి శిఖరాగ్ర సమావేశం జరగాలని కిజాంగా అధ్యక్షుడు పోంబే కోరుతున్నారన్నారు సాన్ లీలీ నాయకులు గిజింగా లాంటి యీ లాంటి మాటనకే గావించారన్నారు

మాంఘీర్ జిల్లాలో కలరా తీవ్రత

పక్షం రోజులలో 87 గురిమృతి

మాంఘీర్ జులై 10

జులై 8 తేదీతో అంతమైన పక్షం రోజులలో తమ్మా బిగుసరాయ్ ప్రాంతంలో కలరా వల్ల 87 గురు మరణించారు కలరా వ్యాధి కొత్తగా మరో 10 గ్రామాలలో తీవ్ర రూపం దాల్చింది.

నెహ్రూతో మాజీ బస్తర్ రాజా చర్చలు

న్యూఢిల్లీ జులై 10

మాజీ బస్తర్ మహారాజా ప్రవీణ చంద్రభంజ్‌దేవ్ యీనేల ప్రధాని నెహ్రూ విదేశాంగ శాఖ కార్యాలయంలో కలుసుకొని 8వ నిముషాలు జనాంతికి చర్చలు జరిపారు మూడవ మనిషి దగ్గర లేకుండా జరుపుకొని సంభాషణలు పరిణామాయి సంభాషణల సారాంశమును భంజ్‌దేవ్ వెలడించ నిరాకరించారు అంత 'బస్తర్ పరిస్థితి' చర్చించినట్లు వారు వెలడించారు

ఇంకా కొన్ని రోజులపాటు ఢిల్లీలో వుండి నన్నట్లు శ్రీ భంజ్‌దేవ్ తెల్పారు

బస్తర్ జిల్లా విభజన

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సూచన

భోపాల్, జులై 10

పరిపాలనా లౌలభ్యం దృష్ట్యా బస్తర్ జిల్లాను రెండుగా విభజించే నిశ్చయం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కాటూ అన్నారు

ఇటీవల బస్తర్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెసు ప్రతినిధి బృందాన్ని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో యీ విభజన గావించినట్లు శ్రీ కాటూ ఎత్తిచెప్పారు.

గ్రహాంతరయాన సంస్థ పత్రికాలు

లండన్, జులై 10

గ్రహాంతరయాన పరిశోధనలలో అశేషకృషి చేసిన అమెరికా పౌరసత్వం పొందిన జర్మన్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ వెర్నర్ వాన్ బ్రాన్ అధ్యక్షతన పత్రికలు సమర్పించుటకు బ్రిటిష్ అంతర్గ్రహయాన సమాజం విశ్వ యించింది మరో పక్షం సోవియట్ వ్యోమయాత్రికుడు యూరి గగారిన్‌కు యివ్వడానికి యేవిధంగా నిర్ణయించారు.

రైలుతో బస్సుఢీ: 49 మంది మృతి

తైపే, జులై 10

పెలవరోజున విలాసార్థం బయలు దేరిన ప్రయాణికులతో పోయేబస్సునురైలుఢీ కొనగా 49 మంది మరణించారు 27 మంది తీవ్రంగా గాయపడ్డారు బస్సు తుక్కుతుక్కయిపోయింది.

జాతీయ సమైక్యత, భావైక్యతల సాధనకు అవ్యాహత కృషి

అన్ని ప్రభుత్వ శాఖలకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

నిజాయితీ, సహకారం, సౌహార్దాలు దైనందిన కార్యకలాపాలలో కానరావాలి

న్యూఢిల్లీ, జులై 10

జాతీయ సమైక్యతా సాధనకు భావైక్యతాసాధనకూ నిరంతరం ఏకోన్ముఖంగా కృషి సల్పుండి అని అన్ని ప్రభుత్వ శాఖలకూ ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

"ప్రభుత్వంలో పనిచేస్తున్న నా సహచరులారా, సహోద్యోగులారా" అని సంబోధించి మనం తలలుకన్న విధంగా భారతదేశాన్ని రూపొందించేందుకు పెద్దవర్గాలను అధికార అనధికార దైనందిన కార్యక్రమాలలో ఆచరణలో పెట్టండి అని శ్రీ నెహ్రూ అన్నారు.

సామర్థ్యానికి, సహకారానికి సత్ప్రవర్తనకూ, చిత్తశుద్ధి అన్ని ప్రభుత్వ శాఖలూ ప్రతిబింబాలుగా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూం విజ్ఞప్తి పూర్తిపాఠం: ప్రభుత్వంలోపనిచేస్తున్న సోదరులారా (వారేవీ పదవులలో వున్నవారే) నేనుగా నేనీ విజ్ఞప్తి చేస్తున్నాను.

"స్వాతంత్ర్యం సిద్ధించినప్పట్నుంచి సంవత్సరాల అనంతం పద్నాలుగు సంవత్సరాల నిరంతర క్రమ అనంతరం కొన్ని స్వల్ప అవజయాలు మినహాయించి గణనీయమైన అభివృద్ధిని, విజయాలను సాధించిన అనంతరం జాతీయ జీవన రంగంలో ఒకకొత్తదశను మనం ప్రస్తుతం ఎదుర్కొంటున్నాం.

"మన దేశం గురించి అందులో నివసిస్తున్న లక్షలాది ప్రజలగురించి మనం ఎక్కువగా ఆలోచిస్తాం అదే మన తక్షణ సమస్య మన ప్రజలమీద పని చేయడం ద్వారానే యీ వ్యవస్థ పంథాలకి సేవచేసినవారమవుతాము అదే రాచబాట

"తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలు అవతికాలంలో ప్రారంభం కానున్నది ఇదొక అత్యాలోచనతో బృహత్తర కృషి ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల ద్వారా గడిచిన అనుభవాల ప్రాతిపదికగా అడుగుపెడి నిరాటంక కృషిని మనం చేయబోతున్నాం ఇదొక సామాన్య కృత్యం కాదు విజయం సాధించి తీరాలనే మన దృఢనిశ్చయం మనకి విశ్వాసం వున్నది ఎందుకో తెలుసా మన ప్రజలలో మనకు విశ్వాసం వుంది కనుక

"ప్రణాళిక పని చేయడం సహకార భావాల బలమనే మనం విజయాన్ని సాధించాలము మన ప్రజలకు పిరికందవలను సంతరించి పిరికి గలములకలిగి ప్రజలను నిర్వీర్యం చేసిన నిర్వహాయులను తొలగించి దారిద్ర్యం అనే దురాదాన్నుండి ఉత్తేజయవ్యాప్తికి మనలను బయట పడివేస్తుంది అలాగే అరికాము

"పదకు ఫలితాలనివ్వ పరిణామాలను రచించడం కనం అంతకంటే కష్టమైనది వాటిని అమలు చేయడం వాటిని అమలుచేయడానికి ప్రణాళికలంతా సంపుటితంగా కృషి చేయాలి ప్రభుత్వపరిపాలనను యంత్రాంగం అంతా నిర్విరామంగా కృషి చేయవలసి వుంటుంది. దేశంలోంతా విస్తరించివున్న ఈ బృహత్తర పరిపాలనా వ్యవస్థకు నేనుగా నేనందుకే విజ్ఞప్తి చేస్తున్నాను

ప్రభుత్వశాఖల కార్యకలాపాలలో నిజాయితీ ఉండాలని అందుకే నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

"ఇదొక అదర్శంకాదు చేరవలసిన గమ్యంకాదు, అవరణ విధానం కావాలి అది మనందరివైయక్తిక శ్రేయస్సుకు అదిఅత్యవసరం సామర్థ్యానికి సౌహార్దానికి, సహకార సద్భావాలకు విజయానికి ప్రభుత్వ శాఖలు నిలయాలు కావాలి

"ప్రజలలో జాతీయైక్యత భావైక్యతలను పెంపొందించడానికి మన మందరమూ కలసికట్టుగా విడివిడిగా కృషి చేయవలసి వుంటుంది ఎన్నో సహస్రాబ్దాల చరిత్ర అనూచానంగా అనుసరిస్తున్న మర్యాదలు, సంప్రదాయాలు మన పరమాన భారత దేశాన్ని రూపొందించాయి అది వైవిధ్యంలో ఏకత్వం అనేక మతావలంబులు, అనుయాయులు భారత దేశంలో నివసిస్తున్నారు. అనేక భాషలు పరిలసిల్లుతున్నాయి ఇంత వైవిధ్యంలోనూ అంతర్వాహినిగా ఐక్యతా భావాలు ప్రవహిస్తున్నందు వలననే మన మంతా కలసి మనగలుతున్నాము. ఎన్నో సహస్రాబ్దాల నుంచీ మన సంస్కృతీ పాతివదికలుగా వున్న సహనం సహకార భావాలను అవి

మిగతా 8 వ పేజీలో

ఢిల్లీలోని క్యూబా రాయబారి రాజీనామా

న్యూఢిల్లీ, జులై 10

ఢిల్లీలో క్యూబా రాయబారిగా వుంటున్న యూజినో పోలర్ ఆలోన్సోతన పదవికి రాజీనామా యిచ్చినట్టు ప్రధాని నెహ్రూకు గత కొతేదిన లిఖితజాలా రాజధాని నగరం నుంచి తంతి పంపారు. క్యూబా ప్రభుత్వ విధానాలు తనకు నచ్చక పోవటమే తన రాజీనామాకు కారణమని ఆయన ఆ తంతిలో పేర్కొన్నారు

ఆలోన్సోలు బరరఫ్ చేసినట్టు క్యూబా రాయబార కార్యాలయం గత రాత్రి ఒక ప్రకటన గావించింది

విద్యాలయాల నిర్వహణకు అదనపు నిధులు

ప్రభుత్వానికి హైదరాబాదు జిల్లా పరిషత్తు స్థాయి సంఘం అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10

వర్తమాన సంవత్సరంలో, కొత్తగా అదనపు తరగతులు ప్రారంభించిన పరిషత్తు విద్యాలయాలకు భవన సౌకర్యాలు పెంపొందించేందుకు "అదనపు గ్రాంటు" యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ, హైదరాబాదీ జిల్లా పరిషత్తు అర్థిక సంఘం తీర్మానంగావించింది.

ఈ అర్థిక సంఘ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షత వహించారు.

నూతనంగా ప్రారంభించిన తరగతులకు బల్లలు, కుర్చీలు, ఇతర ఫర్నిచర్ కొనందు 1000 లు చొప్పున మంజూరు చేయవలసిందిగా యీ అర్థికోప సంఘం శిఫారసు చేసింది.

పరిషత్తు అభ్యరించిన 18 విద్యాలయాలన్నింటిలోనూ పైతరగతులు ప్రారంభించేందుకు అనుమతించ వలసిందిగా ప్రభుత్వాన్ని మరోసారి అభ్యర్థిస్తూ తీర్మానం చేశారు ప్రభుత్వం 9 విద్యాలయాలకు సంబంధించి మాత్రమే అనుమతి యిచ్చింది ప్రభుత్వానుమతి లభించుననే ధైర్యంతో అన్ని విద్యాలయాలలోనూ పైతరగతులు ప్రారంభించి నడుపుతూన్న యీ తరుణంలో కొన్ని విద్యాలయాల విషయంలో అనుమతి నిరాకరణ కష్ట, నష్టములకు కారణంగాగల ప్రభుత్వం యీ విషయమై తమనిర్ణయాన్ని మార్చుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

ఉన్నత మాధ్యమిక పాఠశాలలోను ఉన్నత విద్యాలయాలలోను నూతన తరగతులు ప్రారంభించాలంటే అయా ప్రాంతాలలోని ప్రజల నుంచి సుమారు 500 రు 1000 లు పరిశ్రమ విరాళాలు కావాలనే షరతు విధించి మరీ తీర్మానం గావించారు.

మాస్కోలో ఎన్‌క్రుమా

మాస్కో జులై 10

రష్యా ప్రభుత్వ ఆహ్వానంపై సోవియట్ భూమిలో పర్యటించుటకు మనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా నేడు విమానంలో మాస్కో శేరారు

విమానాశ్రయం వద్ద సోవియట్ రాష్ట్రపతి బ్రెజ్నేవ్, ప్రధాని కృశ్చేవ్‌లు అయనకు స్వాగతం అర్పించారు.

ప్రధాని నెహ్రూతో సంజీవరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, జులై 10

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డినేడు ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. గుజరాత్‌లో అభ్యర్థుల నిర్ణయం సందర్భంగా 'పక్షపాత సేవా నిబంధన' పురస్కరించుకొని ఉత్పన్నమైన వివాదాలను వారు చర్చించినట్లు తెలుస్తుంది

అంధ్రలో తమ పర్యటనాను భవాలు కూడా శ్రీ సంజీవరెడ్డి ప్రధానికి వివరించినట్లు తెలుస్తోంది

సాగరపాలక సంఘ సమావేశం

మహేంద్రజీ మృతికి సంతాపం

(మన ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10

జీరంపేటలో నవీన శాలయ నిర్మాణంపై శ్రీ బనార్జీలాల్ గుప్త ప్రతిపాదించిన తీర్మానం పై చర్చలు జరపడానికి సమావేశమయిన బృహత్తర హైదరాబాదు సాగర పాలక సంఘం సాగర పాలకుడు మహేంద్రజీ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేసిన అనంతరం సభయిదా పడింది

సాగర సూపరింటెండెంటు రంగనిమ్మపాల పేష్కారు రంగం ఉరించారు

బనార్జీలాల్ తీర్మానం పై చర్చలు జరిపేందుకు సాగరపాలక సంఘం రేపు మరోసారి సమావేశమవుతుంది

న్యూయార్కు పత్రి

న్యూయార్కు జులై 10	
ప్రారంభ ధర	84 17
ముగింపు ధర	84 27

కృష్ణమీనన్ జెనీవాకు ప్రయాణం

నౌవన్న ఫోమా, హారిమన్‌లను కలుస్తారట

న్యూఢిల్లీ, జులై 10

లావోస్ సమస్యపై జెనీవాలోని చతురక్ష రాజ్యాల సభకు హాజరయ్యే నిమిత్తం భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడు విమానంలో బొంబాయి వెళ్ళారు.

లావోస్ తటస్థవర్గ నాయకుడు ప్రిన్స్ నౌవన్నఫోమా, అమెరికా ప్రత్యేక రాయబారి శ్రీ హారిమన్‌లను కలుస్తానని బయలుదేరేముందు శ్రీ మీనన్ అన్నారు.

బయలుదేరబోతూ ప్రధాని నెహ్రూతో మాట్లాడడానికి వెళ్ళినందున ప్రయాణం మరో రెండు నాలుగు గంటలు ఆలస్యమైంది.

వరదబాధితులకు విమానాల్లోంచి ఆహారపదార్థాలు

కటక్, జులై 10

ఒరిస్సా వరదప్రాంతాలలో మిటలు గుట్టలమీద ఆశ్రయ ప్రాణాలు పెట్టుకొని కాలం వెళ్ళబుచ్చుతున్న జనానికి విమానాలలోంచి ఆహార పదార్థాలు, అన్నం పొట్లాలు పడవేయటం నేడు ప్రారంభించారు. ఒక వైమానికశాఖ విమానం 9 టన్నుల అన్నం, కూర పొట్లాలను వరద బాధితులకు పైనించి పడవేసింది. రేపటినుంచి యింకా యీ కార్యక్రమం మరింత హెచ్చుగా సాగిస్తారు. వరద పరిస్థితి దృష్ట్యా పూరీ జగన్నాథ రథోత్సవానికి జనం పోకుండా నిరుత్సాహపరుస్తూ ప్రభుత్వం సలహాయిచ్చింది. వరద ప్రాంతాలలోనిలో వ్యస్తుతం 24 పడవలు మన జనాన్ని మరక్షిత ప్రాంతాలకు తీసి వస్తున్నాయి.

పాట్నా జిల్లాలో కలరా

189 మంది మృతి

పాట్నా జులై 10

పాట్నా జిల్లాలో తలదాచ్చల ఈ సంవత్సరం ప్రథమార్థ భాగంలో 189 మంది మరణించేనట్లు అధికార ప్రకటన

హిమాచల ప్రదేశ్‌లో సూత్న పాలనావ్యవస్థ

ఎన్నికల అనంతరం ఏర్పడనున్నట్లు శ్రీ శాస్త్రి వెల్లడి

శ్రీనగర్, జులై 10

ఎన్నికల అనంతరం హిమాచల ప్రదేశ్‌లో నూతన పరిపాలనా వ్యవస్థ నెలకొనుల్పుటకు దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు వెల్లడి చారు.

ఉనా మండల సమావేశంలో మాట్లాడుతూ యీ నూతన వ్యవస్థలో పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ బాధ్యత వప్పగించ బడుతుందన్నారు గత కొలది సంవత్సరాలలో హిమాచల ప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధించిందని శ్రీ శాస్త్రి అభినందించారు.

శ్రీనగరం జులై 10

ఉన్నత ముఖ్యాంశాలు పొదువుకున్న ఉన్నతమంత్రిమండలి జిల్లాలో తీరుగా సాగుతున్నది.

మాజీమంత్రిపై అరెస్టు వారంటు

కరాచీ జులై 10

ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించని పాకిస్తాన్ మాజీ మంత్రి రహీంఖాన్ సూమ్రో, షాలానాబాద్ జమీందార్ నవాబ్ బూరాఖాన్‌పై కరాచీ జిల్లా మేజిస్ట్రేటు అరెస్టు వారంటు జారీ చేశారు.

పంచాంగం

మంగళవారం
11 జులై 1961

శ్రీ పరనామ సంవత్సర నిజజ్యేష్ఠ బహుళ చతుర్దశి రాత్రి 10 46 వరకు మృగశిర ఉదయం 8 46 వరకు వర్జం సాయంత్రం 5 54 మొదలు 7 39 వరకు

వాతావరణస్థితులు: మంచి బంగారాలు నిలకడ ప్రతిసూచి మంచి నూనెదినుసులు మంచి కంతపిండి బెలం మిర్చి పసరా సూచీలు మంచి ధాన్యాలు అపరాలు నిలకడ

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుట మంచిది నూతన ప్రారంభములకు అనుకూలము కాదు

మంచిచెడలు:- వ్యవసాయదారులకు ఉద్యోగులకు, ఏనలవాదేవీలకు కోరువనులకు సంఘకార్యాలకు, వ్యాయామ క్రియలకు యంత్రములు వాహనములు కొనుట అమ్ముటకు వివాదపరిష్కారాలకు మంచిది.

అదృష్టసంఖ్యలు:—9 8 2

ఆంధ్రభూమి

మంగళవారం, జులై 11 1961

షోంబే విపరీత వైఖరి

కాంగో పరిస్థితి మొదటికి వచ్చింది. జాతీయ పార్లమెంటును సమావేశపరుస్తూ అధ్యక్షుడు కసవూబు ఉత్తరువులు జారీ చేశారు. సమావేశం జరుగుతుందో జరగదో, సమావేశానికి అన్న రాష్ట్రాల ప్రతినిధులు హాజరౌతారో కారో తెలియదు కటాంగా అధ్యక్షుడు షోంబే మాత్రం నిర్బంధం మంచి విడుదలై లియోపాల్డ్‌విల్లీలో ఉన్నంత కాలం ఒక రకంగాను, స్వరాష్ట్రం చేరిన తరువాత మరొక రకంగాను వుంటున్నారు. లియోపాల్డ్‌విల్లీ ప్రభుత్వంతో వీరు సహకరించే సూచనలుకన్పించడంలేదు. ప్రధాన మంత్రి పదవినుంచి శ్రీ ఇలియో వైదొలగడానికి నిరాకరించి పరదువల్లజాతీయప్రభుత్వం ఏర్పడ్డానికి అవకాశాలు లేకుండా పోయినవి. జాతీయ ప్రభుత్వం ఏర్పడితేగాని కటాంగా రాష్ట్రం కాంగో సమస్యా పరిష్కారానికి తోడ్పడదు.

కటాంగా అధ్యక్షుని వైఖరిలో వచ్చిన మార్పుకు ప్రత్యేకమైన కారణం ఏమీ వున్నటు కన్పించదు. కాంగో కేంద్ర ప్రభుత్వం బలంగా లేకపోవడం వల్ల అన్ని రాష్ట్రాల విశ్వాసాన్ని పొందగల ప్రభుత్వం ఏర్పడకపోవడంవల్ల, రాష్ట్రాలు స్వతంత్రంగా వ్యవహరించడానికి అవకాశం కలిగింది. కొంత కాలంగా కాంగోలో వర్తిల్లిన అరాచక, అస్థిమిత పరిస్థితి తొలగి ఐక్య కాంగో స్థాపనకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతూవున్న సమయంలో ప్రధానమంత్రి ఇలియో, కటాంగా అధ్యక్షుడు షోంబె సహాయ నిరాకరణ ప్రారంభించడం అత్యంత శోచనీయం.

క్రిందటి వారం కాంగో ప్రజలు స్వతంత్ర కాంగో అవతరణ ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఉత్సవాలతో జరిగినవిగాని, కాంగో స్వాతంత్ర్య సంరక్షణకు, సమైక్య కాంగో స్థాపనకు ప్రయత్నాలు జరుగలేదు నాయకుల మధ్య స్పర్థలు, ద్వేషాలు పెరిగిపోతున్నవి కాంగో అధ్యక్షుడు కసవూబు ఐక్య రాజ్య సమితితో మొదట్నుంచి సహకరించివుంటే అంతర్యుద్ధం ప్రారంభమై నప్పట్నుంచీ కొంత సమాధాన వైఖరిని అవలంబించి వుంటే పరిస్థితులు అంతగా విషమించి వుండవు. లుముంబాకు వ్యతిరేకంగా షోంబే ప్రభృతులను బలపరుస్తూ వచ్చినందుకు కసవూబు ఇప్పుడు అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా వీరు గిజెంగాతో సహకరించి జాతీయ ప్రభుత్వ స్థాపనకు పూనుకుంటే స్వతంత్ర సమైక్య కాంగో స్థాపన సాధ్యం.

చెరుకుపల్లిలో వెయ్యిమొక్కలు

వనమహోత్సవ సభలో ప్రకటన

చెరుకుపల్లి జులై 10

చెరుకుపల్లి పంచాయతీ అధ్వర్యాన వనమహోత్సవం జరిగింది పంచాయతీ భవనంపై జాతీయజెండాను శ్రీ యం సత్యనారాయణమూర్తి (సబ్ రిజిష్ట్రారు) ఎగురవేశారు పాట శ్రీరాములు షెడ్డులో తానాలి డివిజనల్ పంచాయితీ ఆఫీసు శ్రీ పి సుబ్రహ్మణ్యం కొబ్బరిమొక్కను నాటుటతో వనమహోత్సవ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు ఈ పంచాయతీ వేయిమొక్కలు నాటుటకు నిశ్చయించింది

బహిరంగసభలో వనమహోత్సవ ప్రాముఖ్యాన్నిగురించి పంచాయితీ పంచవర్ష ప్రణాళికలమీద శ్రీ పి సుబ్రహ్మణ్యం యం రాఘవరావు శ్రీ పి పూరచంద్రరావు శ్రీ యం అప్పారావు ప్రసంగించారు సైనిక ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జి యస్ ఆంజనేయశాస్త్రిగారు పంచాయతీ పరిపాలన సమీక్షిస్తూ, వందన సమర్పణ చేశారు గ్రామంలోని అధికారులు అనధికారులు హెచ్చుగా పాల్గొన్నారు. సమావేశానంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

హనుమాన్ జంక్షన్

కానుమోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె ముక్తేశ్వరరావు అధ్వర్యాన పంచాయతీప్రాంతంలోని ఉపాధ్యాయులు బాలబాలికలు యూనిఫారం దుస్తులతో పూజేగింపు జరిపి ముఖ్య రహదారులు కిరు ప్రక్కల మొక్కలు నాటారు ఆ సందర్భములో వనమహోత్సవ ప్రాముఖ్యతమీగురించి వక్తలు ఉపన్యసించారు.

'జలదీప్' బాలచిత్రం

విద్యామంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 10

"ఇప్పటికి అలవ్యమైంది అయినా ఇప్పుడయినా దీనిని ప్రారంభించగలిగినందుకు సంతోషిస్తున్నాను" అంటూ, రాష్ట్ర విద్యామంత్రి బాల చలనచిత్ర సంస్థాధ్యక్షుడు శ్రీ వట్టాభి రామారావు 'జలదీప్' తెలుగు చిత్రానిని ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

లిబరిలో జరిగిన ఈ ఉత్సవానికి చాలమంది బాలబాలికలు హాజరయారు.

సంవత్సరంక్రితం జరగవలసిన పదర్శనమిది. అనేక అవాంతరాల వల్ల ఇప్పటికి ప్రారంభించగలిగామన్నారు. సమాచారశాఖ డైరెక్టరు శ్రీ లూథర్.

ఈ ప్రదర్శనాలను రాజధానిలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా జరిపించడానికి సన్నాహాలు చేస్తున్నామనీ, ఉర్దూ. మరాటీ, తమిళ చిత్రాలనుకూడా దీనిలో జేరుస్తామనీ సంఘంవారు తెలిపారు.

20 శాసన సభా స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

శ్రీ కాకుళం జిల్లాపార్టీ నిర్ణయం

శ్రీ కాకుళం, జులై 10

శ్రీకాకుళం జిల్లాలోని 20 శాసన సభా స్థానాలకు, 3 పార్లమెంటరీ స్థానాలకు రాబోయే ఎన్నికలలో అభ్యర్థులను నిలబెటడానికి జిలా స్వతంత్రపార్టీ కార్యవర్గం యీ నెల 3 న ఇక్కడ సమావేశమై నిశ్చయించింది

శ్రీ గొతు లచ్చన్న యీ సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ లచ్చన్న అధ్యక్షుడుగా వివిధ నియోజక వర్గాలలో పర్యటించి అభ్యర్థులను నిరయించేందుకు ఒక ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు

సర్వ శ్రీ కె హరికృష్ణ చౌదరి శ్రీ అయ్యగారి మోహనరావు పంతులు శ్రీ చీకటి పరశురాం నాయుడు శ్రీ పి పుండరీకాచారి, శ్రీ సిమ్మా జగన్నాథం త్రిపురాన రాఘవదాసీ యీ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

జులై 14 నుంచీ 20 వరకు వారు పాలూరు బొబ్బిలి పార్వతీపురం పాలకొండ పీపుపిపలి శ్రీ కాకుళం, నరసన్నపేట, పాతపట్నం, టెక్కలి తాలూకాలల్లో పర్యటిస్తారు.

శ్రీ సంజీవరెడ్డి స్వరాష్ట్రపర్యటన

పక్షిగా శ్రీ అల్లూరి బలం పెరిగినసూచన

[ఒక ప్రత్యేక రాజకీయ విలేకరి]

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి స్వరాష్ట్ర సందర్శనం సమాప్తమైంది అధ్యక్షునివెంట ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారుకాని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లి పూడి పశ్చం రాజుగారు గాని పర్యటించలేదు కాంగ్రెసు కార్యదర్శులు మంతెన వెంకట్రాజుగారు ఏలూరి బసవరాజు గారు మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు, శ్రీ పి. వి. జి రాజుగారు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు. శ్రీ పిడతల రంగారెడ్డి గారు. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మాత్రం కాంగ్రెసు అధ్యక్షుని పర్యటనలో పాల్గొన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ సత్యనారాయణ రాజుగారు మాత్రం శ్రీ సంజీవరెడ్డి పర్యటన ప్రారంభంనుంచి సమాప్తమయ్యేవరకూ వున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన ఏమి సాధించింది? అన్న ప్రశ్న ఉత్పన్నం కావడం సహజం. శ్రీ సంజీవరెడ్డిగారు ఈ పర్యటనను ఈ సమయంలో ఎందుకు సాగించారు? అని కూడా కొందరడుగుతున్నారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి ఉపన్యాసాలు, మెదక్‌లో మంతెన వెంకట్రాజుగారి ఉపన్యాసం కొంత అయోమయస్థితిని కల్పించినవి శ్రీ సంజీవరెడ్డిగారు వారి కాంగ్రెసు అధ్యక్షపదవి నుంచి వైదొలగిన తరువాత ప్రత్యేకించి ఏ పదవులూ నియామకం కాలేదు. డాకరు పట్టాభి సీతారామయ్యగారు మాత్రమే కాంగ్రెసు అధ్యక్ష పదవినుంచి విరమించిన అనంతరం కొంత కాలానికి గవర్నరు అయినారు. అదే విధంగా శ్రీ సంజీవరెడ్డి గారిని ఏదో ఒక రాష్ట్రానికి గవర్నరుగా నియమిస్తారా? అది సంభవం అని ఆంధ్ర కాంగ్రెసు నాయకులలోనే కొందరనుకుంటున్నారు. గవర్నరుగిరి శ్రీ సంజీవరెడ్డిగారి మనస్తత్వానికి సరిపడేదిగాదు. కాంగ్రెసు అధ్యక్షత వారికి అంతగా అభిమానమైన పదవిగాదు పండిట్ నెహ్రూను కాదనలేక వారా పదవిని స్వీకరించారు ముందు ముందు కూడా పండిట్జీ సలహా ప్రకారమే వారు వ్యవహరిస్తారు కనుక శ్రీ సంజీవరెడ్డిగారి భవిష్యత్కార్యక్రమంపై ఊహాగానం జరపడం నిరుపయోగం.

ఎందుకీ పర్యటన

అయితే శ్రీ సంజీవరెడ్డిగారు నెలరోజులపాటు ఆంధ్రప్రదేశ్ పర్యటనను ఎందుకు సాగించినటు? యానిటి ఫ్రంటును బలపరచడానికి అని కొందరంటున్నారు కాదు 1962 ఎన్నికలో కాంగ్రెసుకు ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప విజయం లభించకపోతే తమ ప్రతిష్ఠ దెబ్బ తినవచ్చు కనుక, కాంగ్రెసులోని కలతలు సర్దుబాటు కాకపోతే కాంగ్రెసుకు చెప్పుకోతగ్గ విజయం లభించదని అ కలతలను సర్దుబాటు చేయడానికి వారా పర్యటనను సాగించారని కొందరి అభిప్రాయం. శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటన పర్యవసానంగా కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్య ఐకమత్యం కుదరలేదని మాత్రం స్పష్టంగా చెప్పవచ్చును. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారికి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికిమధ్య అభిప్రాయభేదాలు ఏర్పడినవని అ కారణంగా వారు వారి వెనుకటి మిత్రులు శ్రీ సంజీవరెడ్డిగారికి కొంత సన్నిహితమైనారని ప్రచారం సాగుతూ వుంది 1962 లో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తిరిగి శ్రీ సంజీవయ్యగారి నాయకత్వాన్నిసమరిస్తారనే సూచన లేదు పరిస్థితులు అనుకూలంగా వుంటే వారే పోటీ చేయవచ్చును లేనిపక్షంలో వారు ఇతరులతో చేరి శ్రీ సంజీవరెడ్డిగారిని రాష్ట్ర కాంగ్రెసు పక్ష నాయకత్వం వహించవలసిందని కోరవచ్చును. ఈ ప్రతిపాదనవల్ల యానిటీఫ్రంటులోని యానిటి డెబ్బతినవచ్చును శ్రీ సంజీవరెడ్డి గారు రాష్ట్రానికి తిరిగిరావడానికి యానిటిఫ్రంటువారిలోనే హెచ్చుమంది సుముఖంగాలేరు అదిగమనించే శ్రీ మంతెన వెంకట్రాజుగారు శ్రీ సంజీవరెడ్డిగారు రాష్ట్రనాయకత్వాన్ని వహించాలని సూచించినటు కన్పిస్తున్నది

అల్లూరి బలం పెరిగింది

శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటన వల్ల వ్యక్తిగా బలపడినవారు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు వరంగా బలహీనపడింది యానిటి ఫ్రంటు అయితే 1962 ఎన్నికలో నిగ్గే కాంగ్రెసు అభ్యర్థుల అభిప్రాయాలు ఎలావుంటవో చెప్పడం కష్టం. ఇప్పటి సభ్యులలో ఎందరికి తిరిగిఅభ్యర్థిత్వం లభిస్తుందో, వారిలో ఎందరు ఎన్నికౌతారో ఎవరుచెప్పగలరు? 1962 లో ఇప్పటిరెవెన్యూ మంత్రిగా వుంటున్న శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు పోటీచేసి వెగ్గినా నెగ్గవచ్చును. శ్రీ సంజీవరెడ్డిగారు రానిపక్షంలో రాజీ అభ్యర్థిగా ఇరువర్గాలవారు— క్రిందటిదఫా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీ పళ్లంరాజుగారిని అంగీకరించినట్లు- శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగార్ని అంగీకరించవచ్చును. తగాదా ఏర్పడేపక్షంలో అధిష్ఠానవర్గం వారు శ్రీ రంగారెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరిచే అవకాశం లేకపోలేదు.

రాచకళ్ళం

"పరేయ్ నాయనా నిద్రలేవరా సూర్యుడు నెత్తిమీదికి వస్తున్నాడు" అంది తల్లి గౌరమ్మ గౌరమ్మకు కొడుకుఅంటే ఎంతో అపేక్ష. కేకేయికి భరతుని మీద వున్నంత మమకారం.

రాముడు తల్లిమాట చెల్లించే తనయుడు గాడు. తనమాటేగాని తల్లిమాట వినడు వినిపించుకోడు అయినా గౌరమ్మకు కొడుకు అంటే ఎంతో ప్రేమ. అదితల్లి ప్రేమ!

"పాలవాడొచ్చాడా అమ్మా" అని రాముడు తల్లి మేలుకొలుపుకు సమాధానం ఇచ్చాడు. సూర్యుడు నెత్తిమీది కొచ్చినా పాలవాడు రాని మహాపట్నంఅది. తెల్లవారినా నిద్రమేల్కొనినగరం.

కాఫీ తాగక చేరికి పోవడమే గాని, కడుపునిండా తిని పనికి పోయేఅలవాటులేదు అవూరిపుద్యోగస్థులకు, రాముడూ ఒక పుద్యోగంలో ప్రవేశించాడు, భార్యపోరు పడేక.

"పాలవాడు రాలేదు పోయి డిపోలో పావుశేరుపోయించుకురావాలి, ఇదిగో గిన్నె" అని గౌరమ్మ కుంపటి ముందు కూర్చుని కొడుక్కు ఆరోజు చేయాల్సిన మొదటి పని చెప్పింది.

రాముడు బండరాముడు కాదు అమిత బద్ధకస్తుడు. పడకమీంచి లేచాక స్నానంచేసే వ్యవధానం కూడా వుండక వేడి వేడి కాఫీ ఇంత కడుపులో పోసుకుని కచేరికి బయల్దేరడం అతని అలవాటు

ఆ రోజు ఆదివారం. కచేరి హడావిడి లేదు రాత్రి మూడో ఆట సినిమా చూసి, తెలారి పనికి వెళ్ళక్కర్లేదుగదా అని విశ్రాంతిగా పడుకున్నాడు

డిపో పాలు

డిపోకుపోయి పాలు పోయించుకురావడం అంటే భగీరథుడు ఆకాశగంగను తెచ్చినంతపని. అప్పటికే అందరూ వరనగా చెంబులు, గానులు, గిన్నెలు పెటి ఇళకుపోయి వుంటారు. అవిఖాళీ వరనగా క్యూలో కూర్చుంటయ్

బద్ధకస్తుడు రాముడు పోయి వాటి చివర్న గిన్నెవటుకు నుల్చోవాలి చెంబులు, గానులు, గిన్నెలు, కొన్ని చెవుల గిన్నెలు రాముడ్ని చూసి వెక్కిరిస్తయ్ ఇంతా నుంచుంటే పాలవాన్ వచ్చి వచ్చినంతమటుకు పోసి, మిగిలిన వాళకి ఖాళీ డబ్బాలు చూపి పోతుంది

ముందు డబ్బు కటాలి, అందరి కంటే ముందుపోయి కూర్చోవాలి. పాలవాడు పాలు తన సొంతం అయినటు ఒక్క బొట్టు జారనీకుండా బొటాబొటిగా పోస్తాడు. పాలు దొరకనివాళ్ళను చూసి మందహాసంచేసి వెళ్లిపోతాడు.

రాముడికి చాలాసార్లు ఇదంతా అనుభవం అయింది. పాలుదొరక్కపోగా, దొరికించుకున్న వాళ్ళంతా నవ్విపోతారు. కాఫీ మానేదామన్నంత కోపం వచ్చింది రాముడికి ఏన్నోసార్లు.

పూరు, పూరి పాలన

ఊర్కి తిటాడి " పాడు పూరు, పాలన్నా దొరకదు. వెధవపాలన పావుశేరు పాలన్నా ఇవ్వించలేదు. కాఫీ దుకాణాలు కూడా తెలారక ముందు తెరువరు, అని ఎంతో విసుక్కుంటాడు.

వాళ్ళింటో అందరూ కాఫీ గత ప్రాణులే. తిండిఖర్చు పాతిక రూపాయలయితే కాఫీఖర్చుఅంతా అవుతుంది ఒక్కో నెల ఇంకా యెక్కువవుతుంది కూడా.

ఇంతకీ రాముడు లేవనేలేదు. "కాఫీ అయింది లేవండి" అని భార్యవచ్చి పిలిచే దాకా లేచే అలవాటు లేని రాముడు కాఫీలోకి పాలుతేవడానికి ఎలా లేస్తాడు? లేచివెళ్ళి పాలు తెస్తేనే కాఫీ అంది వాళ్ళ అమ్మ,

ఆరోజు రాముడి దినచర్య కాఫీలోకి పాలు తేవడంతో ప్రారంభం కావాలని భగవంతుడు రాసిపెటాడు కాఫీ మానుకుంటామా అంటే భార్య వూరుకోదు. పని మనిషికి పెనిలిచ్చి హోటల్లుంచి పాన్కు లో తనకుమాత్రం తెప్పించుకు తాగేసుంది

గౌరమ్మకూ కోడలికి పోటాపోటీ ప్రారంభానికి అది నాంది.

కన్నుమూసేముందు కనిపించిన ముఖం

పక్కమీదనుంచే పాలవాడ్ని ఏది తిట్టాడు తనని తిట్టుకున్నాడు రాత్రి నిద్రపోయేముందు ఎవరి ముఖం చూసానో అని ఆ ముఖాన్ని తిట్టబోతుంటే భార్య వచ్చి "నా ముఖం ఏంచేసింది. పాలకుపోవాలని దేవుడు మీ ముఖాన రాసిపెడ్తే"అని నాలుగు మాటలూ అనేసింది.

గౌరమ్మ చెవినిపడింది కోడలి కట్టెవిరుపు మాటలు."అవునే నిద్ర లేచేముందూ నిద్రపోయే ముందూ నీముఖం చూడాలి అని దేవుడు వాడముఖాన రాసిపెట్టాడు. తప్పతుందా ఏవిటి?" అని నాలుగూ వడ్డించింది.

రాముడు ఇక మర్యాద దక్కదని వెంటనే లేచి పళ్ళుతోముపుల పెట్టుకుని పాలగిన్నె తీసుకుని బజారుకు పోయాడు. ఆరోజు కలా దినచర్య ప్రారంభమైంది బద్ధకం వదిలి పోయింది!

--'కౌశిక్'

పాలు దొరకని మహాపట్నం

సంకీర్తనము

నిజామాబాద్‌లో ఆరోగ్యకృషి

నిజామాబాదు, జులై 10

సానిక పురపాలక సంఘం జిలా ఆరోగ్య శాఖాధికారి, జిలా కలక్టరుల సహాయంతో నగరంలో కలరా మొదలగు అంటువ్యాధుల నివారణకు తీవ్ర కృషి సల్పుతున్నారు. గ్రామాలోకూడా ఈ వ్యాధుల నివారణకు పాటుపడుతున్నారు.

నిజామాబాదు జిలా కలరా ప్రాంతంగా ప్రకటితమైన సంగతి మా పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ ఓటమికి పార్టీల ఐక్యత

శ్రీ తెన్నేటి ప్రకటన

కర్నూలు, జులై 10

ప్రజా పార్టీ నాయకులు శ్రీతెన్నేటి విశ్వనాథం కర్నూలు పత్రికా విలేకరులతో యెన్నికల విషయమై ప్రస్తావిస్తూ కాంగ్రెసును వ్యతిరేకించవలె వంటి అన్ని పార్టీలు యేకత్రు ఒక ప్రణాళికను తయారు చేయాలనీ యెన్నికలలో ప్రచారమునకు ఒక పెలకను కమిటియేగాక, కాంగ్రెసును పడగొటే ఉద్దేశ్యంలో తమ పార్టీ ప్రణాళికను ముందుగా ప్రచారం చేయక సంయుక్తంగా యేర్పాటు చేయబడే ప్రణాళికను ప్రచారం చేయాలని నిశ్చయించిందని యెన్నికలలో దిగేవారు అత్యధిక, పటుదల, నిష్కపాత బుదికలిగి ప్రజల కష్టాలను దూరం చేయడానికి పాటుపడతారంటేనే అభ్యర్థులుగా నిలబెట్టాలని తెలిపారు.

రోడ్డు ప్రారంభోత్సవం

జిలాకలెకరు పర్యటనం

తాడేపల్లిగూడెం, జులై 10

ప్రజా సహకారంతో గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలనీ, వెనుకబడిన ప్రాంతీవానుల జీవనప్రమాణం అధికంచేయాలనీ కోయలగూడెం బ్లాకు పంచాయితీ సమితి ప్రాంతంలోని ధర్మారావుపేట - బయ్యనగూడెంల మధ్య రోడుకు ప్రారంభం చేస్తూ పశ్చిమ గోదావరిజిల్లాకలెకరు శ్రీ వి యం. సరార్ ఖాన్ వివరించారు.

ఈ రోడు నిర్మాణానికి 17 వేల రూపాయలు వ్యయమయింది.

ఈ సందర్భంలో సమాజాభివృద్ధి అధికారి శ్రీ కె రాజారావు, పంచాయితి సమితి అధ్యక్షుడు శ్రీ పోతన అప్పారావు ప్రసంగించారు

సమాజ వికాస వార్షికోత్సవం

రాష్ట్రగవర్నరుచే ప్రారంభం

హైదరాబాద్, జులై 10

జూబిలీహాలులో జులై 13న జరుగబోయే సమాజాభ్యుదయ కార్యక్రమ వార్షికోత్సవానికి రాష్ట్ర గవర్నరు శ్రీ బీమసేన్ సచార్ ప్రారంభోత్సవం చేస్తారు. పానింగు కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి కృష్ణమాచారి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర మంత్రి శ్రీ యస్. కె డే ప్రసంగిస్తారు.

జనవాణి

హైదరాబాద్ చేనేత సంఘం వ్యవహారాలపై విమర్శకు సమాధానం

ఆర్యా,

శ్రీ ప్రగడ కోటయ్యగారి జూన్ 21 వ తేది రెండవ ప్రకటనను జూచితిని. లోగా 24 మే నాటి ప్రకటన (శ్రీ కోటయ్యాది సప్తకం చేసిన ప్రకటన)లో "1956-57 అడిటు నివేదికనుబట్టి హైదరాబాదు అపెక్సు చేనేత సహకార సంఘమునకు 11-14 లక్షల నష్టము వచ్చినట్లు పత్రిక ప్రకటనవల్ల తెలిసినది" అని వున్నది ఇక యీ 21 జూన్ నాడు నిడుబ్రోలు నుండి చేసిన రెండవ ప్రకటనలో "రిజర్వు బ్యాంకు యింతకు ముందు చెప్పినట్లు ఆ సంఘానికి (హైదరాబాదు అపెక్సు చేనేత సహకార సంఘానికి) 15 లక్షల నష్టం వుందని 'ప్రకటించి వున్నారు ఈ రెండు ప్రకటనలకు ముందు అకస్మాత్కముగా ఏ కారణము లేక ఎవరి పేరుతో కాక "హైదరాబాదు చేనేత అపెక్సు సంఘానికి 1956-57లో 11-14 లక్షల నష్టము వచ్చినటుల అడిటు నివేదికను బట్టి తెలియుచున్నది!" అనే ప్రకట ఒకటి వెలువడినది. ఇది చూచినవుడు యీ ప్రకటన ఎవరు చేసినది యిది ఎందుకు పత్రికలలో పడడం? పేరులేని ప్రకటనలను పత్రికలవారు ఎట్లు వేసిరి అని కొంత విస్మయము తలిగినది. కాని, తరవాత తిరువతి నుండి శ్రీ కోటయ్యాది వారలు చేసిన 24 మే నాటి ప్రకటన చూచిన పిమ్మట ఆ సందేహము తొలిపోయినది.

ఇక యీ రెండవ ప్రకటన (21 జూన్ నాటి)లో ఆ నష్టము 11-14 లక్షల నుండి 15 లక్షలకు పెరిగినది. కర్మముచెడి మరలకనుక వత్తికలకు ప్రకటనివ్వదలచినచో యీ సంఖ్య యింకెంతకు పెరుగునో చూడవలసి వున్నది.

అసలు యీ నష్టము ఏమిటి అది ఎందుకు వచ్చినది యీ నష్టం కేవలమొక హైదరాబాదు అపెక్సు సంఘమునకే వచ్చినదా? సోదర సంఘాలకు కూడనా? ఆ నష్టము ఎంత? అనే వివరాలు యింతవరకు ఎన్నిసార్లో వివరించడం జరిగినది. శ్రీ కోటయ్యాది సప్తకం క్లుప్తముగా అసలు వివరాలనిస్తూ వెనుక ప్రకనను పత్రికలకు యిచ్చుకొనడం జరిగినది. ఆ ప్రకటన కేవలము ఒక గోలకొండ పత్రిక నేత పత్రిక తప్ప మరేపత్రికలు ప్రకటించలేదు నాదేగాదు హైదరాబాదు అపెక్సు సంఘ పక్షమున వివరముగా యిచ్చిన మరెవరి ప్రకటనలు ప్రకటించలేదు. పోనీ అంతటతో పూనుకొనక వారి అబద్ధాల ప్రకటనలకు మెరుగు పెడుతు పుట్టి మునిగినటే గోలపెడుతూ కొన్నిపత్రికలు సంపాదకీయములుకూడా వ్రాసినవి. అందు చాలా ముఖ్యమైన శీర్షికలు ఆంధ్రులు ఆత్మగౌరవముతో చెప్పుకొనే ప్రముఖ పత్రికకూడ ఒకటి చేరివుండడం ఎంతో విచారము కలిగినది. (యీ పత్రికలు యీ తెలంగాణా సంఘమంటే తమకు పరాయిగా భావించుచున్నవేమో?) అయిననూ ప్రభుత్వం యీ నష్టాలను గూర్చి సమగ్ర విచారణ చేయించనున్నదిగదా? అప్పటికైనా నిజపరిస్థితి తెలిసి యీ పత్రికలు తమ పొరపాటును గ్రహించకపోవునా యని సమాధాన పడవలసి వచ్చినది.

ఇకనీ రెండవ ప్రకటనలో శ్రీ కోటయ్యగారు తమ ఆంధ్ర అపెక్సు చేనేత సహకార సంఘము నష్టము లేకుండా పని చేయుచున్నదనే భ్రమతో పనిచేయుచున్న సంఘాన్ని రద్దుచేసి నష్టము లేకుండా పనిచేయుచున్న సంఘము తాలూకు సరిహద్దులను రాష్ట్రమంతటికి పంర్తిపచేయాలనికూడా ప్రకటించుకొన్నారు. అసలు దీనినిబట్టి చూచితే ఆంధ్ర సంఘము నష్టములేకుండా నడుచుచున్నదని హైదరాబాదు సంఘము నష్టముతో నడుచుచున్నదని వీరికి దృఢపడినటున్నది ఇది ఎంతవరకు నిజమో అసలు తమ సంఘ వ్యవహారము వీరికి ఏమాత్రముతెలిసివున్నా యీ విధముగా విరుప్రకటించివుండరని నా భావన. అసలు వ్యవహారం వేరు. ప్రకటనలువేరు. విషయ పరిజ్ఞాన ముంటే ప్రకటనలు పుష్కళముగా చేయవచ్చు. కాని వ్యవహారము పేరు అది అనుభవము ఆత్మపరిశీలనతో కూడుకొని వుంటుందిగదా?

ఈ ఆంధ్ర సంఘము కేవలము తమకు సంబంధించిన సంఘాలతాలూకు చేనేత గుడల విడుదలలో గల ఆదాయముతోనే లాభము చూపుచున్నదా శ్రీ కోటయ్యగారు దయచేసి యీ విషయమును గమనించగలరా? ప్రతి సంవత్సరం గుంతకలు సహకార నూలుమిలు యొక్క నూలు విడుదలపై వచ్చే లాభము ఏమగుచున్నది. అసలు ఎంతలాభము వేసుకుంటుంది. యీ నూలుపై ఆంధ్ర సంఘము "ఆ నూలుధర అధికము కాబట్టి మేము తీసికోము" అనే ప్రాథమిక సంఘాలరిబేటు బిగపట్టించి మువ్వాతిప్పలు పెటినసంఘాల మొర మీ చెవులకెక్కడము లేదా? యీ నూలు విడుదలలో ఏ జిలా 6 50 లక్షల డబ్బు ఆంధ్రసంఘమునకు అదాయముగలదనేదితమరెరుగుదురా? యిక ప్రభుత్వ గ్రాంటు ఆంధ్ర సంఘమునకు 5 లక్షలు లెక్కన గత 7 సంవత్సరములుగా వచ్చుచున్నదిగదా? మరి యీ గ్రాంటుసంగతి ఏమి? గత 7 సంవత్సరాలలో 34 93 లక్షల గ్రాంటు పొందినారే యిది అంత ఏమైనటు? యిప్పటికైనా ఆత్మవిరీక్షణ చేసుకోగలరా?

హైదరాబాదు సంఘమునకు ప్రత్యేక మాలు మిల్లు లేదుగదా? అట్టి నూలుపై లక్షలాది. లాభము రాదుగదా? గత సంవత్సరాలలో గ్రాంటు రూపమున ఒక దమ్మిడీ అయినా లేదుగదా? తప్పక చేనేత పారిశ్రామికులు క్షేమమును కోరే పెద్దలు గదా? యీ హైదరాబాదు సంఘమునకున్న యీ పరిస్థితి గమనించే అవకాశము లేక పోయినదా? తమ పరిజ్ఞానము కొరకైన కొంత మనవిచ్చితే యీ పరిస్థితి అవగతమయ్యేదిగదా? ఇప్పుడు తమ ప్రకటనానుసారం మాలుపై వచ్చే లాభం మరియు ప్రభుత్వ గ్రాంటు తీసివేసితే అసలు నష్టముతో నడిచే సంఘమేది లాభముతో నడిచే సంఘమేది దయచేసి వివరించగలరా?

పోనీ, ఆంధ్ర సంఘమునకు గల విక్రయ శాలలన్నిటి అవి చేసే గుడ్డ విడుదల ఎంత? దానికున్న పెట్టుబడి ఎంత? సాప్ ఖర్చు ఎంత? హైదరాబాదు సంఘ విక్రయ శాలలన్ని దాని గుడ్డ విడుదల ఎంత, దాని పెట్టుబడి ఎంత, స్టాప్ ఖర్చు ఎంత, దయచేసి ఒక్కసారి పోల్చి చూడండి. ఆ పిమ్మట ఎవరెందుకు తామె చెప్పండి. ఏసంఘమును రద్దు చేయడం చేనేత పారిశ్రామిక క్షేమమా.

గుంటక సర్వయ్య
ఉపాధ్యక్షులు
హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లి,

చేనేతవారికి బంజర్లు

ఆర్యా!

చీరాల పరిసర ప్రాంతములలో వున్న అనాక్రమిత బంజరును నిత పేద చేనేత ప్రజలకు పంచియివ్వాలి

"చీరాల ఫిర్కాలో యీ హూరి పాలెం నుండి పందిళ్ళపల్లివరకు వేలకొలది చేనేత పారిశ్రామికులు దిగాలముమీద నివసిస్తూ వున్నారు.

చేనేత పారిశ్రామికులకు పూర్తి వృత్తిగా వుండుటకై నిరుపేద చేనేత కుటుంబాలకు బంజరుభూములు మంజూరు చేయవలసినదని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ చిరకాలమునుండి విజ్ఞప్తి చేస్తూవుంది

రాంపేరు భూములపై చిరకాలము నుండి ఆశపెట్టుకొని చూస్తూవున్న చేనేత ప్రజానీకాలకి బాల్యాన్యాయ ముజరిగినది. తమ ప్రక్కనవున్న రాంపేరు భూములు చేనేత ప్రజలకు దక్కకుండా ఎత్తుపెత్తుటనుండో వచ్చినవారికి దక్కినవి.

ఇప్పటికైనను ప్రభుత్వము వారు చేనేత ప్రజల యిక్కట్లను గమనించి చేనేత ప్ర

ఇరాక్ మానే పరిశ్రమ

—:(o):—

జాతీయం చేయనున్నట్లు వెలువడిన వార్తలపై కలవరం

లండన్, జులై 10

ఇరాక్ మానె పరిశ్రమను జనరల్ కాసిం జాతీయం చేయబోతున్నాడని వార్తలిక్కడ కలవరాన్ని రేకెత్తించాయి అయితే అధికారికంగా వ్యాఖ్య లేమీ వెలువడలేదు.

ఈ వదంతులను ఇరాక్ పెట్రోలియం కంపెనీ అతిజాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

భారతదేశంలో క్రొత్త మానెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి భారత్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్న ఇటలీ మానెగుత్త వ్యాపార సంస్థ కాసింకోరి కోరటంతో బ్రిటిష్ మానె సాంకేతిక నిపుణులస్థానాన్ని ఆక్రమించి తోడ్పడటానికి సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి

ఈ సంస్థను యీపని నిర్వహించమని కాసిం కోరినట్లు వెలువడిన వార్తలు ధృవపడలేదు.

మానె ఒప్పందాలను ఇరాక్ పాటిస్తుందని రెంథేండ్లక్రితం ఇచ్చిన హామీలను ఇరాక్ పాటిస్తుందనే విశ్వసిస్తున్నారు.

బ్రిటిష్ సాంకేతిక నిపుణులను బర్తరఫ్‌చేస్తే, అబడాన్‌లో ఏర్పడిన క్లిష్టపరిస్థితి ఏర్పడగలదని దాత్య పరిశీలకులు అంటున్నారు.

ఇరాక్‌కు మానె ఎగుమతుల ద్వారా ఏటా 95 మిలియన్ల పౌన్లు రాయల్టీలు లభిస్తున్నాయి. ప్రపంచంలో ఇప్పుడు మానె మిగులుగా ఉంది కాబట్టి, బ్రిటన్ వదిలేస్తే, కాసింకు క్లిష్టపరిస్థితి ఏర్పడుతుంది

ఇప్పటికే పరిస్థితి బ్రిటన్‌తో బాహాబాహి పోరాటానికి దారితీయవచ్చు నని కూడా కాసిం అందోళన చెందుతున్నాడు.

నౌకా ప్రమాదంలో 26 మంది మృతి

పోర్చుగీసు తూర్పుఆఫ్రికా

జులై 10

పోర్చుగీసు నావ ఒకటి ఒడ్డుకు చొచ్చుకొని పోయి మంట లంటుకోవటంవల్ల 4 గురు పరంగులు, 22 మంది వ్యయాణీకులు మరణించినట్లు వ్యక్తపరిచారు. ఈ వ్యయాణీకులంతా శ్వేతేతరులే.

మరణించినవారిలో అధిక సంఖ్యాకులు ఆఫ్రికన్ కార్మికులు.

జాన్‌కో మార్క్విస్‌కు 500 మైళ్ళ ఉత్తరంగా టనిసదీ ముఖద్వారం వద్ద యీ సంఘటన జరిగింది.

మొదటి వార్తల ప్రకారం యావన్మంది పరంగులు, 650 మంది వ్యయాణీకులు - 200 మంది సైనికులతో పాటు - రక్షించబడినట్లు తెలిసింది. కాని రాత్రి వచ్చిన వార్తల ప్రకారం 4 గురు శ్వేతజాతులవారు 20-30 మంది వ్యయాణీకులు మరణించినట్లు తెలుస్తున్నది.

మిగిలిన ఆఫ్రికన్ సైనికులను, కార్మికులను ఒడ్డుకు చేర్చారు కాని వారికి మంటలవల్ల ఒళ్ళంతా కాలిపోయి గాయాలైనవి.

ఈ నావలో పెట్రోలు, డీసెల్ మానె, ఇంధనాలమందు సామగ్రి ఉన్నాయి. నిన్నరాత్రి వెలువడిన ధృవపడని వార్తలవల్ల మొత్తం 250 మంది మరణించినట్లు తెలుస్తున్నది

కనీసం 30 మంది యూరపియన్లయినా మరణించి ఉంటారని తెలుస్తున్నది. అయితే అధికార వర్గాలలో 48 మంది మరణించారని అంటున్నారు.

చిన్నపడవలు, హెలికాప్టరు ఇవాళ బ్రతికి బయటపడ్డ వారిని కాపాడేందుకు అగ్నిప్రమాదానికి గురైన నావను చేరాయి.

గాయపడిన వారినందరిని యీ హెలికాప్టరు బీరా, లారెంకో మార్క్విస్ ఆస్పత్రులకు చేర్చాయి

దక్షిణాఫ్రికాలోని బంగారు గనులలో పనిచేసే కార్మికులంతా ఇండ్లకు తిరిగి వెళ్తూండగా యీ ప్రమాదం జరిగింది

పరీక్షా ఫలితాల నిలుపుదల

అన్యాయమని హీరాలాల్ మోరియా హెచ్చరిక

ఖమ్మం జులై 10

బహుళార సాధక పాఠశాల పరీక్షలకు హాజరయిన వారి పరీక్షా ఫలితాల్ని, విద్యాధికారుల నిలుపుదలను విమర్శిస్తూ, విద్యారి సంరక్షక సంఘాధ్యక్షుడు శ్రీ రాయ్‌హీరాలాల్ మోరియా ఏకాది మందో వేసినవారికి విద్యార్థులందరికీ శిక్ష విధించటం అన్యాయమన్నారు

కళాశాలలు తెరచినా, రెండు మాసాల క్రితం ప్రకటించ వలసిన ఫలితాలను ఇంకా ప్రకటించక పోవడం విద్యార్థుల అభివృద్ధికి తీరని దెబ్బ అనీ, అధికార్లు వెంటనే ఈ విషయంలో విచారణ జరిపి నేరస్థులను శిక్షించి, మిగిలిన వారి ఫలితాలను ప్రకటించాలని వారు కోరారు.

మంత్రుల పర్యటన

ధర్మాదాయాల మంత్రి

ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గుంటూరు, బ్రాహ్మణ కోడూరు, శ్రీశైలంలలో పర్యటించి జులై 14వ తేదీ సాయంత్రం రాజధానికి తిరిగి వస్తారు

* * *

ఆరోగ్య మంత్రి

ఆరోగ్య వైద్య శాఖ మంత్రి శ్రీ వి జి రాజు విశాఖపట్నం కురుపం, శ్రీకాకుళంలలో పర్యటించి జులై 14వ తేదీ సాయంత్రం 4.10 గంటలకు నగరానికి చేరుకుంటారు

* * *

ప్రణాళికా మంత్రి

ప్రణాళికల మంత్రి శ్రీ పి రంగారెడ్డి జులై 11వ తేదీ రాత్రి 8 15 గంటలకు బైలుదేరి తెనాలి వెళ్లి అక్కడ నుంచి అలూరు, చందోలు, కావూరు పర్యటించి 13వ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

* * *

ముఖ్య మంత్రి

ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య జులై 12వ ఉదయం 8 30 గంటలకు బైలుదేరి కర్నూలు వెళి, 13వ తేదీ ఉదయం 9-30కు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

'నేటి భారతీయ చలనచిత్రం'

—:(o):—

లూథర్ ప్రసంగం

హైదరాబాదు, జులై 10

"నేటి భారతీయ చలనచిత్రం" అన్న అంశంపైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భారతీయపౌరసత్వ సంస్థ ఏర్పాటుచేసిన సమావేశంలో పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ లూథర్ ప్రసంగించారు ఈసమావేశానికి 20 మంది అమెరికన్ ప్రొఫెసర్‌లు హాజరయ్యారు

కుష్టు వ్యాధి నివారణ సాధ్యమే

లక్ష్మణ్ బాబూరావు ప్రసంగం

హైదరాబాదు, జులై 10

ఇతర వ్యాధుల లాగువే కుష్టు వ్యాధిని కూడా మాన్పవచ్చునని ఆ వ్యాధిగురించిన వైద్యవిద్యను ప్రజలలో ప్రచారం చేయడం ద్వారా కుష్టు వ్యాధిని నిరోధించ వచ్చుననీ ఆయుర్వేద వైద్యుడు శ్రీ లక్ష్మణ్ బాబూరావు అన్నారు.

దోమల్‌గుడాలో నున్న కోవాజీ జీవాన్జీ స్మారక పరిశోధనాలయంలో "కుష్టు వ్యాధి చికిత్స" అనే అంశంపైన గత రాత్రి శ్రీ లక్ష్మణ్ బాబూరావు ప్రసంగించారు.

కుష్టువ్యాధి బాధితులకు నిరంతరం చికిత్స చేయాలని అన్నారు వారిని వేరుగా వుంచడం వెలివేయడమేనని విమర్శించారు.

భీమన పల్లిలో గ్రంథాలయం

దేవరకొండ జులై 10

యువజన సంఘ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన గ్రంథాలయానికి శ్రీ జి. యస్ రెడ్డి (బి ఎ యల్ యల్ బి) జిల్లా పరిషత్తు చైర్మన్ ప్రారంభోత్సవం చేశారు

బహిరంగసభలో గ్రామ సర్పంచ్ శ్రీ హనుమంతరెడ్డి సన్మానపత్రం సమర్పిస్తూ గ్రామాభివృద్ధికి సర్వవిధాలా సహాయపడుటకు అభ్యర్థించిరి సంచాయితి సమితి ప్రెసిడెంట్ శ్రీ రంగారెడి ఉపన్యసిస్తు గ్రామాభివృద్ధికి గ్రామ యువకులు ఇలా ముందంజ వేయుట ప్రశంసనీయ మన్నారు శ్రీ యుత కొండల్‌రావు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి ప్రసంగించారు.

భారతీయ రాయబారి జె. ఎన్. భోసా

మార్షల్ టిటోకు అధికారపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ జులై 10

యుగోస్లావియాకు భారత రాయబారిగా నియమితులైన డాక్టర్ జె ఎన్ భోసా బెల్గ్రేడ్‌లో యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు జులై 7 వ తేదీన తమ అధికార పత్రాలు సమర్పించారు

ఈ సందర్భంలో మాటాడుతూ భారత రాయబారి శ్రీ భోసా భారత యుగోస్లావియా దేశాలు రెండూ తమ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికై చేస్తున్న ప్రయత్నాలను గురించి వివరించారు నూతన రాయబారికి స్వాగతం చెబుతూ అధ్యక్షులు శ్రీ టిటో భారత యుగోస్లావియా దేశాల మధ్య సామరస్యం ఇంకా పెంపొందగలదని తత్ఫలితంగా అంతర్జాతీయ రంగంలో శాంతి సహకారాలు నెలకొనడానికి అవకాశం కలగగలదని ఆశాభావం వ్యక్తపరిచారు.

ఆదిలాబాదులో అభివృద్ధి కార్యక్రమాలు

ఆదిలాబాదు, జులై 10

కలెక్టరు శ్రీ గులామ్ దస్తగిర్ ఖురేషి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ నాల్గవస్థాయీ సంఘ సమావేశంలో వాయకంపేట, కుర్మగూడెం, ఏలూరు గ్రామాలకు రెండు మంచినీటి బావుల త్రవ్వకానికి వలసిన దానిలో మూడవ వంతు ధనాన్ని మంజూరు చేశారు

మదోల్ ఉన్నత పాఠశాల అభివృద్ధిచేయటానికి, ఛయిన్‌సుమిడిల్-కమ్ హైస్కూల్‌లో ఏడవ తరగతిలో ఉర్దూ ప్రారంభించటానికి కుంటుమాధ్యమిక పాఠశాలలో 7 వ తరగతి ప్రారంభం చేయటానికి తీర్మానించారు.

సంక్షేమ శాఖవారిచ్చిన వివరాలను బాకుల వ్యాకారంగా మంజూరు చేయటానికి, జిల్లా సంక్షేమ కార్యాలయంలో మరొక అప్పర్ డివిజన్ గుమాస్తా పదవిని మంజూరు చేయటానికి. సిరిపూరు తాలూకాలోని అయిన గ్రామ పాఠశాల భవన నిర్మాణంలో అరవ వంతు ఖర్చును భరించటానికి అంగీకరించారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజన పదుపాయాలకూ, మంచినీటి బావుల నిర్మాణ కార్యక్రమాలకూ అయా సమితి సభ్యులతో సంప్రదించి వలసిందిగా జిల్లా ఆరోగ్య శాఖాధికారిని ఈ సంఘం కోరింది.

వింబుల్డన్ ఛాంపియన్‌షిప్‌పై కృష్ణన్ గెలుపు

గీవ్, జులై 10

నిన్న ఇక్కడ జరిగిన టెన్నిస్ ప్రదర్శన పోటీలో భారత ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణన్, వింబుల్డన్ ఛాంపియనూ, ఆస్ట్రేలియా ఆటగాడు అయిన రాడ్ లేవరును 6-4, 4-6, 10-8 పాయింట్లతో ఓడించారు.

ఆస్ట్రేలియా ఆటగాడు రాయ్ ఎమర్సన్, బిల్ ఆటగాడు లూయిస్‌ను ఓడించారు.

లేవర్, అయాలాలు కలిసి విమర్సన్ కృష్ణన్‌లను డబుల్స్‌లో ఓడించారు.

మేయర్‌గా రామమూర్తి నాయుడు

అవకాశాలు బహుళం

(మన ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10

నగరపాలక సంఘ మేయర్‌గా శ్రీ రామమూర్తి నాయుడు ఎన్నికయ్యే సూచనలు బహుళంగా కనపడ్తున్నాయని అభిజ్ఞులు అంటున్నారు.

మేయర్ పదవికి ఎన్నికలు వచ్చే నెలలో జరుగుతాయి.

నగర పాలక సంఘ కాంగ్రెస్ పార్టీ విప్ శ్రీమతి అనీస్ ఫతిమాను కూడా మేయర్ పదవికి ప్రతిపాదించ వచ్చునని తెలుస్తున్నది నగర నగరపాలక సంఘ కాంగ్రెస్ పార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్న సమాచారం బట్టి శ్రీ రామమూర్తి నాయుడు ఎన్నికయ్యే అవకాశాలు బహుళంగా వున్నాయని తెలుస్తున్నది.

ప్రస్తుత మేయర్ శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ కూడా మేయర్ ఎన్నికలో తిరిగి పోటీ చేయనున్నారు. మేయర్ ఎన్నికలు జరిగేముందు నగర పాలక సంఘసర్వ సభ్య సమావేశాన్ని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఏర్పరచి సామరస్య ధోరణిలో మేయర్ ఎన్నిక జరిగే టందుకు కృషి చేస్తుందని తెలుస్తున్నది.

గజ్వేల్‌లో మోతీలాల్ స్మారక విద్యా సంస్థ

గజ్వేల్, జులై 10

శ్రీ యం రంగారెడ్డి అధ్యక్షులుగా మోతీలాల్ నెహ్రూ స్మారక విద్యా సంస్థ ఏర్పడింది గజ్వేల్ తాలూకాలోను, పరిసర ప్రాంతాలలోను విద్యా, సాంస్కృతిక, వైజ్ఞానిక అభివృద్ధికి పాటుపడుట ఆశయంగా యీ నూతన సంస్థ ఏర్పడింది.

నగర పరిసరాలలో వనమహోత్సవ

హైదరాబాదు, జులై 10

రాజేంద్ర నగర్ వ్యవసాయ పరిశోధనా సంస్థవారు వనమహోత్సవం జరిపారు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆశోక చెట్టు అంటు నాటుటతో యీ కార్యక్రమం ప్రారంభమైంది.

మల్కాజిగిరిలో వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి కొబ్బరి మొక్కలు నాటుటతో అక్కడి కార్యక్రమం ప్రారంభమైంది

రాజేంద్రనగర్ బాకులోని కూకట్‌పల్లి గ్రామంలో వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ టి వి రెడ్డి ఉప్పల్‌లో శ్రీ వి రామారావుగారలు ప్రారంభోత్సవాలు జరిపారు.

కువైట్‌లో సౌదీ అరేబియా దళాలు

బ్రిటిష్ సేనలతో కలిసి పని చేయటం లేదట

అమ్మాన్, జులై 9

బ్రిటిష్, సౌదీఅరేబియా కువైట్ సంయుక్తఆధ్వర్యం క్రింద కువైట్‌లోని సౌదీఅరేబియాదేశాలసైనికబళాకలసి పనిచేస్తున్నట్టు వెల్లడిన వార్తలను, సౌదీ అరేబియా దౌత్య కార్యాలయం నేడు నిరసించింది

(గత 4 న కువైట్‌లోని బ్రిటిష్ సైనికదళ ప్రతినిధి బ్రిటిష్, కువైట్ సంయుక్త ఆధిపత్యం క్రింద తమ దళాలు సౌదీ అరేబియా దళాలు పని చేస్తున్నట్లు వెలడించిన వార్త యిదివరకే ప్రకటించారు.

"కువైట్‌లోని సౌదీ అరేబియా దళాలకు బ్రిటిష్ సైన్యంతో ఏమీ సంబంధంలేదు మా దేశానికి, కువైట్‌కు జరిగిన నష్టం, సంప్రతింపుల కారణం అరబ్ దేశపు రక్షణ బాధ్యత మామీదవున్న కారణంగా మా సైనికులు పాదం మోపవలసి వచ్చింది" అని సౌదీ అరేబియా దౌత్యకార్యాలయం ప్రకటించినట్లు రాయిటర్ వార్త.

మెక్కా ఆకాశవాణి గత రాత్రి చేసిన ప్రసారం ప్రకారం కువైట్ విషయంలో సౌదీ అరేబియా దృక్పథమేమీ మారలేదని తెలుసోంది కువైట్ స్వాతంత్ర్యం సార్వ భౌమత్వం, స్వేచ్ఛలను అదేశం బలపరుస్తున్నట్టే విదిత మవుతున్నది.

బీహార్‌లో కాగితం వర్తకుల హర్తాళ్

పాట్నా, జులై 10

కాగితము, కాగితం అట్టలపై విధించే అమ్మకము పన్నును ఎత్తివేయ మంకంలో కలిసివేయాలని కోరుతూ బీహార్ రాష్ట్రంలోని 500 మందికాగితం వ్యాపారులుయీ రోజు హర్తాళ్ చేశారు.

కాగితం వర్తకుల కోర్కెయెడ సానుభూతిగా రాష్ట్రంలోని 900 పుస్తక విక్రయశాలలు,150 ప్రింటింగ్ ప్రెస్సులు ఒక గంటసేపు మూసివేశారు.

హోటల్ పనివారి సంయుక్త సంఘం

హైదరాబాద్, జులై 10

జంటనగరాలలోని హోటల్ పనివారందరికీ కలిసి ఒకే ఒక సంఘం నిన్న ఏర్పడింది. ఈ సమైక్య సంఘానికి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా శ్రీ టి పి. కృష్ణన్ నాయర్, యస్ రామమూర్తిగారలు, కార్యదర్శిగా శ్రీ పలాం సాహిది, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె శ్రీనివాసరావు, ఎ. ములేశం, షేకఘనీ గారలు, కోశాధికారిగా శ్రీ జి. రామన్ నాయర్‌లు ఎన్నికయ్యారు.

తాయ్‌లాండ్ రైలుప్రమాదంలో మృతులు 36 గురు

బాంకాక్, జులై 10

గత శనివారం సంభవించిన రైలు ప్రమాదంలో 36 గురు మరణించారు. 84 గురు గాయపడ్డారు ఎత్తు మంచి క్రిందకు దిగుచున్న ఆ రైలు ఇంజన్‌లు రెండు, ఆరు వ్యయాణీకుల డబ్బాలు పట్టాలు తప్పగా యీ ప్రమాదం సంభవించింది.

24 మంది పాకిస్తానీల అరెస్టు

కరీంగంజ్, జులై 9

అనుమతి పత్రాల కటం క్రింద జులై 6 లో అంతమైన వారంలో బాడా వద్ద రైల్వే పోలీసులు 22 మంది పాకిస్తానీలను అరెస్టు చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. నిన్నకూడా ఇద్దరు పాకిస్తానీలను అరెస్టు చేశారు.

సంతాపసభ

హైదరాబాద్ జులై 10

దివి 9-7-61 ఆదివారము మధ్యాహ్నం ప్రకాశగిర్జికోరీలో శ్రీ పోలం వీరయ్య యాదవ అధ్యక్షతను జరిగిన సభలో జి మహేందర్‌జీ యాదవ అకాల మరణానికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. దాదాపు వెయ్యిమంది యాదవులు పాల్గొన్న సభలో శ్రీ రామరెడి యాదవ (యం పి.) శ్రీమతి పంమం లక్ష్మీబాయమ్మ యాదవ (యం పి) వీరప్ప యాదవ జియాబారి అడ్వకేట్ శ్రీ మహేంద్ర శాస్త్రి, ఆంధ్రప్రదేశ్ యాదవసంఘం ప్రధానకార్యదర్శి, శ్రీ గడ్డంమల్లయ్య శ్రీ గిరి బాషయ్య ప్రసంగిస్తూ జి మహేందర్‌జీ ప్రారంభించిన కార్యక్రమాలు, అసంపూర్తిగా వదలినవి వాటిని యాదవ సహోదరులు పూర్తిచేసి వారి ఆత్మకు శాంతికలిగించాలని ఉద్బోధించారు.

జాతీయభావ సముద్దీపనానికి విద్యావిధానం దోహదం కావాలి

డాక్టర్ శ్రీమాలి, సంపూర్ణానంద్‌లఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 10

భారత యువకులలో జాతీయభావ సముద్దీపనానికి మన విద్యావిధానం దోహదమిచ్చే రీతిగా రూపొందాలని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె యల్. శ్రీమాలి. భావ సమైక్యతా సంఘ అధ్యక్షుడు డాక్టర్ సంపూరానంద్ ఇక్కడ ఇవాళ జరిగిన యీ సంఘ ప్రథమ సమావేశంలో ఉద్బోధించారు.

డాక్టర్ శ్రీమాలి యీ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు విశాలదృక్పథంగల ఒక విద్యా సంస్థను నెలకొల్పవలసిన అవసరాన్ని పరిశీలించాలని శ్రీమాలి సూచించారు

ఈ సమావేశానికి సంఘ సభ్యులు మందిలో తొమ్మండుగురు హాజరైనారు. ప్రముఖ విద్యావేత్త, కమూనిస్టు నాయకుడు అయిన శ్రీ హిరేన్ ముఖర్జీ మాత్రం యీ సమావేశానికి హాజరుకాలేదు

స్వాతంత్ర్యానంతరం దేశంలో పెరిగిపోతున్న విచ్ఛిన్నకర ధోరణులను అరికట్టి ఎదుర్కొనేందుకు జాతీయ సమైక్యతా సమస్య ఏవిధంగా పెంపొందుతూ వచ్చిందీ డాక్టర్ శ్రీమాలి, డాక్టర్ సంపూరానంద్ తమ ప్రసంగాలలో వివరించారు.

దేశంలోని వివిధ రాజకీయ సాంస్కృతిక వర్గాలకు ప్రాతినిధ్యమిస్తూన్న యీ సంఘం. విద్యా విధానంలో తగిన మార్పులు సూచించాలని శ్రీ శ్రీమత. సాంఘిక సమైక్యతా భావాలను పెంపొందించేట్టుగా విద్యా విధానంలో సంస్కరణలు జరగాలన్నారు.

అతిశయోక్తులకు, ఉద్రేకాలకు తావు లేకుండా, దేశంలోని యువకులంతా దురాక్రమణ దారులను ఎదుర్కొనేందుకు సిద్ధవడేట్టుగా యువకులను తర్ఫీదు చేయాలన్నారు.

విదేశ దురాక్రమణల నుండి స్వాతంత్ర్య రక్షణకు, సాంఘిక ఆర్థిక సమస్యల పరిష్కారానికి జాతీయ ఐక్యతను పెంపొందించాలన్నారు.

"స్వాతంత్ర్య పోరాటం రోజులలో కులమతాలను, భాషా సంస్కృతులను విస్మరించి ఏకోన్ముఖంగా పోరాడారు అనాడు యావన్మందికీ ఒకలక్ష్యమున్నది. కాని స్వాతంత్ర్యానంతరం విడిపోవాలనేభావం ప్రబలుతున్నది సాంస్కృతికవ్యత్యాసాలపై పట్టుబట్టడం జరుగుతున్నది. ఇది ప్రమాదకరమైన ధోరణి. మనజాతీయవాదానికి సమగ్రమైన అతర్బహిర్గతాన్ని ఇవ్వడంఅవసరం" అని డాక్టర్ శ్రీమాలి ఉద్బోధించారు.

కొంతమంది సభ్యులుకూడా యీ సమావేశంలో ప్రసంగించారు.

శ్రీమతి ఇందిరాగాంధి, ప్రొఫెసర్ టి. యం. అద్వాని, శ్రీ ఎ. ఎ. ఎ పిజా, శ్రీ ఎ. ఇ టి. బరో యం పి ప్రొఫెసర్ యం. యస్. శ్రీనివాస్, పంజాసోపలినునాయకుడు శ్రీ ఆశోక్ మెహతా మున్నగువారు హాజరయినారు.

పార్లీలపట్ల ప్రజల అసంతృప్తి

—•—

శ్రీ తెన్నేటి ప్రసంగం

విజయవాడ, జులై 10

"కాంగ్రెస్ తోను, ఎప్పుడో ఒకప్పుడు కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వంలోకి పోవటానికి అవకాశం లభించిన పక్షాలతోను అసంతృప్తివెందిన వారంతాకలిసి నేడు ఒక పెద్ద పక్షమైనారు ఏ పక్షానికి చెందకుండా, అన్నిపక్షాలతోనూ అసంతృప్తివెందిన వారు 70 శాతం ఉన్నారు అయితే అధికారమంతా కాంగ్రెసు ప్రభుత్వాధీనంలో ఉండటంవల ఈ ప్రజలంతా నిస్సహాయ స్థితిలో ఉన్నారు" అని ప్రజాపార్టీనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మున్న బేతోలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

కృష్ణా గోదావరి జలాల వివాదాన్ని ప్రస్తావించి, దేశంలో శాంతిభద్రతలను నెలకొల్పవలసిన ఉన్నతాధికారి కేంద్ర ప్రభుత్వం అనీ, ఆ ప్రభుత్వమే నెహ్రూ అధ్యక్షుడుగాగల ప్రణాళికా సంఘాన్ని తోసివేస్తే దేశం ఎక్కడికి పోతున్నదో దురూహ నమని అన్నారు

తరువాత గ్రామాధికార్ల వంశపారంపర్య హక్కును ప్రస్తావించి గ్రామీణ జీవితంలోను రెవిన్యూ పరిపాలనలో సమరత ఉండాలంటే వంశపారంపర్య హక్కు ఉండాలనీ యీ విషయము రాష్ట్రప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తేవాలనీ అన్నారు.

శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

1 వ పేజీ తరువాయి

రించడం వలననే మనం ఉజ్జ్వల భవిష్యత్తు వైపు గమించగల మని నమ్మాలూ గురించడం మంచిది.

"మత రహిత దేశం భారతదేశం అని మన రాజ్యాంగం నిరేశిస్తున్నది. ఇందువలన మతాలుండకూడదని అర్థం చేసుకోరాదు. అన్నిమతావలంబుల పట్ల సమానమైన గౌరవ ప్రపత్తులను కనబరచాలనీ అన్నిమతాను యాయులకూ సమానావకాశాలను కల్పించాలనీ దాని అర్థం మన సంస్కృతికి మూలస్తంభమైన ఈ అంశాన్ని మనం విస్మరించరాదు. నవ భారతావని నిర్మాణానికి ఈ అంశం అత్యంత ప్రధాన మైనది ఒక భారతీయునికి మరొక భారతీయునికి మధ్య అడ్డు గోడలని నిర్మించేవారూ విచ్ఛిన్న కరశక్తులను పోత్సహించేవారూ దేశశ్రేయస్సుకు భంగకరంగా ప్రవర్తిస్తున్నవారని అర్థం చేసుకోండి మన సంస్కృతి సజ్జనత్వాన్ని వారు కాలరాస్తున్నారు, ఇందువలన అంతరంగికంగా మనం బలహీనులమై పోతాము. విదేశాలలో అప్రతిష్ఠ పాలవుతాము. అందువలనే భావ సమైక్యతా సాధనకు మనం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

"ఇది భాషా విషయక వివాదాలకు కూడా వర్తిస్తుంది. పరస్పరం సంబంధం వున్న గొప్పగొప్ప భాషలు మన దేశంలో నర్తిలడం మనభాగ్యం ఆ భాషల అభివృద్ధికి దోహదం చేద్దాం మన మాతృ భాషకాదే అని అలోచించవద్దు మనం ఈ భాషలన్నీ భారతదేశంలోనే ఉద్భవిల్లి శతాబ్దాల సహస్రాబ్దాల తరబడి వర్ధిల్లుతున్నవే ఏ ఒక్క భాషకు దెబ్బతగిలినా అది భారత దేశానికి దెబ్బతగిలి కట్టుగానే మనం పరిగణించాలి.

"ప్రజలలో భావైక్యతను పెంపొందించడానికి మనలజంగ దూరతతో కృషిచేయాలి, మనమందరవ్యవస్థాపక క్రమగుణ్యంగా సవభారతావని నిర్మాణానికి పై ఆదర్శాలను ఆశయాలనూ అధికార అవధికార దైనందిన కార్యక్రమాలలో ఆచరణలో పెట్టుమనివిజ్ఞప్తి చేస్తున్నాను.

భాష్యాంతవైయాకరణి వెంకటేశ్వరశాస్త్రి మృతి

ప్రస్థానత్రయ విదుడు

తెనాలి, జులై 10

భాష్యాంత వైయాకరణి శ్రీ జనప్పాయి వెంకటేశ్వరశాస్త్రి మొన్న 6వ తేదీ ఉదయం 9 గంటలకు పరమపదించారని తెలపడానికి చింతిస్తున్నాము.

మప్పసిద్ధ కాశీ విద్వాంసులయిన శ్రీ మంగిపూడి వెంకటశాస్త్రి, పండిత జయదేవమిశ్ర, నోరి మల్లిఖార్జున శాస్త్రిగారలవద్ద వ్యాకరణమూ, శ్రీ మండలిక వెంకటశాస్త్రిగారివద్ద ప్రస్థానత్రయమూ అధ్యయనం చేసిన ఈ మహావిద్వాంసుడు సుమారు ఒక దశాబ్దకాలం తెనాలి సంస్కృత కళాశాల వ్యాకరణాధ్యాపకులుగా పని చేసి శిష్యసంతతిని వర్ధిల్లజేశారు.

వీరికి నలుగురుకుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు.

నరసాపురం పురపాలక సంఘం

అధ్యక్షుడుగా శ్రీ కురిశేటి ఎన్నిక

విజయవాడ జులై 10

నరసాపురం పురపాలకసంఘం నిన్న ఉదయం సమావేశమై శ్రీ కురిశేటి రామకృష్ణమూర్తిని నాయకుడుగా ఎన్నుకొన్నారు. ఇవాళ అధికారికంగా అయనను వైర్మన్‌గా ఎన్నుకొంటారు

ఉద్యమం సాగించాలని ఉత్తరరోడీషియా నిర్ణయం

బ్రోకన్‌హిల్, జులై 9

ఉత్తర రొడీషియాలో బ్రిటన్ ప్రవేశపెట్టదలచిన నూతన రాజ్యాంగ సంస్కరణలకు వ్యతిరేకంగా తాము ప్రారంభించదలచిన శాంతియుత ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వ పునాదులనే కదలించివేయగలదని శ్రీ కెన్నెత్‌కుండా అన్నారు.

కావేరి వరదల తగ్గుముఖం

తిరువిరవల్లి, జులై 10

ఇవాళ ఉదయం ఇక్కడి వరదలు తిరుగుముఖం పట్టాయి రెండున్నర అడుగులు నీరు వెనక్కు తగింది కావేరి వంతెనవద్ద ఇవాళ 18 అడుగుల నీరున్నది

లాల్‌గుడి తాలూకాలో కోహూర్ అనంతమేడు, ఎడయాతుమంగళం గ్రామాలవద్ద 200 ఎకరాల వలపు భూమి ఒండ్రువేసిపోయింది మల్లాపురం గ్రామంలో 75 ఇండ్లు వరదల వల్ల కూలిపోయాయి

చంద్రనగర్‌లో ఘర్షణ

10 మందికి గాయాలు

హైదరాబాద్, జులై 10

యాకత్‌పురానమాపానగల చంద్రనగర్ గుడిసెలవాడ వాస్తవ్యులకూ, చందాలు పోగువేయటానికి వచ్చిన వారికి జరిగిన ఘర్షణలో 10 మంది గాయపడినట్లు తెలుస్తున్నది వీరు అక్కమంగానూ, దార్ఢ్యంగానూ చందాలు వసూలు చేస్తున్నారని అక్కడి వాస్తవ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంలో పోలీసులు కొంతమందిని అరెస్టు చేశారు.

మంగోలియాకు రాష్ట్రపతి సందేశం.

న్యూఢిల్లీ, జులై 10

మంగోలియా ప్రజావిప్లవ దినోత్సవ సందర్భాన రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ మంగోలియా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షునికి ఈ క్రింది అభినందన సందేశం పంపారు.

మంగోలియా ప్రజావిప్లవ దినోత్సవ సందర్భాన భారత ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున, నాతరఫున, మీకు, మీద్వారా, మంగోలియా ప్రజలకు, ప్రభుత్వానికి, మా హార్దికమైన అభినందనలు. మీకు "సౌఖ్య సంక్షేమాలు, మంగోలియా ప్రజలకు ప్రగతి సౌభాగ్యాలు కల్గాలని మా ఆకాంక్ష.

కందస్వామిబాగ్ విద్యాలయ కమిటీ

హైదరాబాద్, జులై 10

కందస్వామి బాగ్ విద్యాలయం కమిటికి శ్రీ జి యస్. మేల్కోటను నిన్న అధ్యక్షులుగా ఎన్నుకున్నారు శ్రీయుతులు మందరరాజ్ ఉపాధ్యక్షులు, పి. రాధాకృష్ణనాయుడు కార్యదర్శి, పి. పద్మారావు కోశాధికారిగాను ఎన్నికయ్యారు. వీరుగాక మరో 11 మంది కార్యనిర్వాహకులుగా ఎన్నికయ్యారు.

గొల్లవానితిప్ప పడవ ప్రమాదం

—:(o):—

ఇంతేశరకూ తెలిసిన వివరాలు

(మన ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10

పశ్చిమ గోదావరి జిల్లాలోని గొల్లవాని తిప్ప వద్ద ఎనమదుర్రు కాలువలో జులై 3న జరిగిన పడవ ప్రమాదంలో బ్రతికి బయట పడిన ఇరవై ముగురి అచూకీ తీయడం జరిగిందియ నమదుర్రు కాల్వలో పడవ మునిగి పోయింది దాది మంగమ్మ అనే వృద్ధురాలు కూడా మునిగిపోయిందని తెలుస్తున్నది ఆమె మృతదేహం ఇంతవరకూ కనుపించలేదు మరో రెండు మృతదేహాలను గుర్తు పట్టారు ఒకటి అంధ్రేశు ముత్యాలమ్మ (18) ది రెండవది గుబ్

ఉస్మానియా సమస్య!

జీతాల పెంపు: నిరసనగా ఆందోళన

శ్రీమాధవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జులై 10

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు జీతాలు పెంచడంవల్ల 14 వేల మంది విద్యార్థులకు తిరిగిబాధ కలిగించినవారవుతున్నారు. ఈ జీతాల పెంపకం తంతు అన్యాయమూ, అక్రమమూలేనిది. దీనికి నిరసనగా విద్యార్థులందరూ దృఢనిశ్చయంతో ఏకీభవంగా కలిసి ఆందోళన జరిపి తమకష్టాన్ని అధికారులకు నివేదించాలి-అని విద్యార్థినాయకుడు శ్రీ యం. మాధవరెడ్డి ప్రకటిస్తున్నారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది దురదృష్టవశాత్తు విద్యార్థి వరవు ఆందోళనను అధికారులు పెడచెవిన పెట్టారనీ, 70 మంది విద్యార్థి వర్గ ప్రతినిధులు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునితో సంప్రదించటానికి వర్షంలో తడుస్తూ వేచిఉంటే చివరకు ఉపాధ్యక్షుడు వీరి మొర ఆలకించటానికి గూడా తిరస్కరించారని ఉపాధ్యక్షుని ఈ చర్యవల్ల అసలే ఆందోళిత విద్యార్థి హృదయాలపై అగ్గి నిప్పుకు పోసినట్లయిందని అన్నారు.

తమ న్యాయమైన కోర్కెలు తీరేవరకూ 14వేల మంది విద్యార్థులూ పోరాటం కొనసాగించాలని విద్యార్థులను కోరారు.

విద్యార్థుల శ్రేయస్సుకై ఆందోళన జరుపవలసిన సమయం ఆసన్నమైందని ఆందోళన జరపటం అనివార్యమనీ శ్రీ మాధవరెడ్డి అన్నారు.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన: (4255)

100 కిలో గ్రాముల తూకంలో

సోమవారం, 10-7-1961

వస్త్రబియ్యం	67-00	78.00
మిత్త బి:	54.00	56.00
అక్కుళ్ళు	57-50	62-50
10 నెంబరు బి:	58-00	60-00
గాజు బి.		
84 నెం. బి:	65.00	67.00
యస్.టి.టి. బి:	68.00	65.00
సుమ బి:	59.00	61-00
జి బి	62.00	63-00
టి. 13 బి:	61.00	62-00
తెల్ల జొన్నలు	38.00	42.00
పట్టి జొన్నలు	33.00	37-50
పచ్చ జొ:	31.00	33.50
పసుపు	120.00	125-00
కందులు	42.00	44.50
పిల్ల కందులు	35.00	39-00
పెసలు	58.00	60-00
మినుములు	55.00	58.00
పనగలు	44.00	47-00
ఉలవలు	36.00	37-00
బెల్లం	27.00	40-00
మిర్చి	70.00	131-00
వింతపండు	68.00	91-00
ఉలిగడ్డ	18.00	22.00
గోధుమ	58.00	62.00
మక్క గోధుమ	56.00	57.00
కుమ్మలు	52.00	56.00
మప్పలు	124.00	155 00
ఇలాలిపలుకు	85.00	93 00
,, పెద్దది	121-00	123.00
అముంలు	70.00	72-50
వత్తిగింజలు	32.50	36-00
మావె 10 కి.గ్రా	22.00	25.00
పెద కందిపప్పు	57-00	60-00
చిన్నకందిపప్పు	52.00	54.00
మినప పప్పు	74.00	76.50
పెసర పప్పు	73.00	76.00
పెసగ పప్పు	53.00	55.00
శనగపప్పు	52.00	53 00
లంకపప్పు	41-00	43.00
ధనియాలు	84.00	86.00
ఇలాచికాయ	72-00	—

దబ్బడ భూమయ్య నారాయణ వెండి బంగారం నగలచరకులు

సిద్దింబర్ బజార్

(ఫోన్: 5260)

తేజావు బంగారం	140-75
కిసాన్ మార్కు బిళ్ళ	141 00
వెండి పంచ తులాలకు	283.00
,, తు 1 కి	2-37
పవరను	93.00

బొంబాయి మార్కెటు

బొంబాయి, జులై 10

వత్తి రేటి (క్వింటల్‌ధర)

బులియన్:

వెండి రేటి	200.85
వాయిదా	201-55
బంగారం రేటి	121.00
వాయిదా	119-45
పవరన్	94 00

వత్తి మార్కెటకు నేడు పెలవ.

నూనెగింజలు (వాయిదా)

అముదాలు (పె)	178.75
(మా)	178.75
అవిశె (పె)	40 19
వత్తి గింజలు (పె)	95 50

నూనె గింజలు (రేటి)

వేరుపెనగ పెదవి	54 00
,, (నిజాం)	55 75
కోరమాండల్	53.00
అవిశె (పెదవి)	39 25
(చిన్నవి)	37-37

పంచాయితీ రాజ్యంలో ఆంధ్రుల ఆదర్శం

ముఖ్యమంత్రి పశంస

శ్రీకాకుళం, జులై 10

సోంపేట పంచాయితీ సమితిలోని సభ్యులు శ్రీ గన్ని పద్మనాభరావు ఇటీవల ఏర్పాటుచేసిన మండల సోంపేటపంచాయితీసమితులనభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ ప్రజలచే యేర్పడిన మన ప్రభుత్వంలో గ్రామ స్థాయి సమితిస్థాయి జిల్లాస్థాయిలో తమతమ ప్రాంతాల అభివృద్ధిని తమకుతామే బాధ్యతవహిస్తూ నిర్వహించుకొనే అధికారాన్ని ప్రభుత్వం తిరిగి వప్పగించడమే పంచాయితీ చట్ట మూల సిద్ధాంతమనీ ఈ సూత్రం ద్వారా గ్రామపరిపాలన ఏర్పడిందనీ ఇది ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవరణలో పెట్టి జయప్రదం చేసినందున దీనిని ఇతర రాష్ట్రాలన్నీ అనుసరిస్తాయనీఅన్నారు. సోంపేట పంచాయితీ నిర్వహణను వివరిస్తూ ప్రకటించిన సోపనిర్ సమితి అధ్యక్షులు ముఖ్యమంత్రికి సమర్పించారు. ఈ సమితిఅదర్శంగా పనిచేస్తున్నదని జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యల్. యల్. దాసు అన్నారు. శ్రీ ఉప్పాడ రంగిబాబు పంచాయితీ చటంద్వారా సమితులు చక్కని కార్యక్రమం ప్రజలకుఅందజేస్తున్నందున ఒరిస్సా రాష్ట్రం మన పంచాయితీ చట్టం కార్బన్ కాపీగా చట్టాన్ని రూపొందించుకున్నదన్నారు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చండి కూర్మన్న ఈ సంవత్సరం 33నూతన మాధ్యమిక పాఠశాలలు ప్రజలసహకారంతో ఏర్పడ్డాయేకాని ఇక్కడైనా సోంపేట పంచాయితీ ఏరియాలో ఏర్పడలేదన్నారు. ముఖ్యమంత్రి సోంపేట వ్యాయవాది సంఘంలో న్యాయవాదుల విన్నపం విన్నారు.

ఘనపల్లిలో ప్రాథమిక పాఠశాల

ఘనవల్లి, జులై 10

గ్రామ ప్రజల కృషితో ఏర్పడే ప్రాథమిక పాఠశాలకు శ్రీ జి యస్. రెడ్డి(జిలా పరిషత్తు చైర్మెను) శంకుస్థాపన చేశారు. ప్రజలకృషి నివారు అభినందిస్తూ ఇటువంటి సహకారం ప్రజలలో అవసర మన్నారు

తపాలాశాఖలో తాంబేళ్ళు

హైదరాబాదు, జులై 10

అన్నిశాఖలలోనూ కొంచెం శక్తిమంతంగా పని చేస్తున్న తపాలా శాఖలో కూడా మందకొడితనం, అశ్రద్ధ బలుస్తున్నటు కొన్ని సంఘటనలు తెలుపుతున్నాయి.

జులై మూడవ తేదీ నాడు హైదరాబాద్‌లో రీ డైరెక్టు అయిన మనీయార్డరొకటికి వేదివరికూ పికింద్రాబాద్‌లోని చిరునామా దానిని చేరని సంఘటన పైదానిని రిజువు చేస్తున్నది హైదరాబాద్ నుంచి సికింద్రాబాద్ వ్రయాణం అయిదు రోజులు పడుతున్నదన్నమాట

ఢిల్లీలో బయలుదేరిన మనీయార్డర్ మూడోనాటికి వేరు తూంటే జంట నగరాల మధ్య అయిదు రోజులు పట్టడం ఆశ్చర్యంగా కనిపించినా అయిదు వారాలూ, మాసాలూ పట్టే సంఘటనలుకూడా జరగవచ్చు ఇలా ఉంది తంతి తపాలాశాఖ అంటేలు నడక.

సూరత్‌లో కుంభవృష్టి

సూరత్, జులై 10

బుధవారం ఉదయం 6 గంటలనుండి గం॥ 8-30 వరకు కుంభవృష్టి కురిసి సూరత్ నగరమంతా ఒక చిన్న వరన్నులాగా కనిపించింది.

కాస్సేపట్లో ఏడెనిమిది అడుగుల లోతున నీరు ఉన్నది. ప్రజలు ఎటూ కదలటానికి వీలులేకపోవడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చటానికి వడవలు రావలసి వచ్చింది. 1954 లో ఒకసారి ఒక్క గంటలో 7అంగుళాలవర్షంకురిసింది

ఇవాళ కురిసినవర్షం 20 ఘనపు సెంటిమీటర్లు ఉన్నది.

శనివారం సాయంకాలంనుంచి వర్షం ప్రారంభమైంది. గత 24 గంటల్లోను, 85 ఘనపు సెంటిమీటర్ల వర్షంపడింది. మొత్తం యీ ఋతువులో 75 ఘనపు సెంటిమీటర్ల వర్షం కురిసింది.

ఇవాళ ఉదయం 10 గంటల వరకు అందినవార్తలప్రకారం ప్రాణనష్టంకాని ఆస్తినష్టంకాని లేదు.

నర్మదానది పొంగు

రోడ్లు జలమయం

జబల్పూర్, జులై 10

నగరంలో నిన్న సాయంత్రానికి కురిసిన వర్షంతో పలవు ప్రాంతాలన్నీ జలమయమయాయి.

నర్మదానది వరదలు కారణంగా జబల్పూర్-నాగపూర్ రహదారిపై తిల్వార్‌ఘాట్‌వద్ద వంతెన మునిగిపోయింది. ఈ దారిని వ్రయాణాలు రద్దయాయి.

జబల్‌పూర్-మండ్లా రహదారిపై ఈ వదికి కట్టిన వంతెన కూడా నీటిలోనే ఉంది,

విపరీత వర్షాలవల్ల జబల్‌పూర్-అలహాబాద్‌ల మధ్య తపాలా సౌకర్యాలు కూడా చెడిపోయాయి.

హైదరాబాదు వస్తున్న అమెరికన్ చరిత్ర ప్రొఫెసరు

హైదరాబాదు, జులై 10

ప్రసిద్ధ అమెరికన్ చరిత్ర ప్రొఫెసరు డాక్టర్ ఎడ్వర్డ్ యంగర్ రేపు హైదరాబాదు వచ్చి నాలుగురోజులుంటారు. వీరు ఇండియాలో 10 వారాలు పర్యటిస్తున్నారు. విద్యా, సాంస్కృతిక వినిమయ పథకం క్రింద ఈయన వచ్చారు అమెరికా విదేశాంగ శాఖ ఈ పథకాన్ని నిర్వహిస్తున్నది. డాకర్ యంగర్ జులై 14 న ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్సు సెమినార్‌లో వ్రసంగిస్తారు.

ఒప్పందాల రద్దు సంక్షోభానికి దారి

నదీజలాల సమస్యపై అఖిలపక్ష కార్యాచరణ సంఘం ప్రముఖుల హెచ్చరిక

కనిగిరి, జులై 10

అఖిలపక్ష ఐక్య కార్యాచరణ సమితి వారి కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యపై ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భములో కనిగిరిలో బహిరంగసభకు శ్రీ గుజ్జుల యల్ మందారెడ్డిగారు అధ్యక్షత వహించారు. సర్వ శ్రీ తెన్నేటి విశ్వనాథం వావిలాల గోపాల కృష్ణయ్య, వై. బి. కృష్ణారావు, మల్లెల శ్రీరామమూర్తి, ప్రకాశదండ్ర శతపతి, భవానీ ప్రసాదు, మాధవరావు పవనశర్మ లు వచ్చారు.

శ్రీ యల్లా మందారెడ్డి మాటాడుతూ 1951 ఒడంబడికను తిరగదోడడం వలన ఈ ప్రాంతానికి ప్రత్యేకించి తీరని అపకారం జరుగుతుందనీ, అందువలన అందరూ సమైక్యమై ఆందోళన జేసి విజయం సాధించాలని చెప్పారు.

గుల్జారీ కమిషన్ను నియమించి 1951 ఒడంబడికను తిరగదోడితే, దేశంలో ఏ ఒడంబడికకూ విలువ వుండదనీ, రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్య నిరంతర కలహాలకు దారితీస్తుందనీ, గుల్జారీ కమీషన్‌తో సంబంధము లేకుండా యిదివరకే నిర్ణయించిన ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ప్రాజెక్టులూ, నిర్మించాలనీ సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

సభానంతరం శ్రీ కోనూరి పున్నయ్య భాగవతార్ వారికథ చెప్పబడింది.

నదీజలాల దినోత్సవ సభలు

విజయవాడ, జులై 10

1951 నదీజలాల ఒడంబడికను మార్చరాదని శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను సత్వరం నిర్మించాలని గుల్జారీ కమీషన్ నియామకం ఆంధ్రదేశప్రయోజనాలకు భంగకరమని తీర్మానిస్తూ అఖిలపక్ష కార్యాచరణ సమితి అదేశానుసారంగా యీదిగున ప్రాంతాలో నదీజలాల దినం సభలు జరుపబడినవి

పద్దాది

విశాఖపట్నం జిలాలో పద్దాది గ్రామంలో శ్రీ మంచిపోట్ల నరసింహమూర్తి అధ్యక్షతను సభ జరిగింది శ్రీ నరసింహమూర్తి 1951 నదీజలాల ఒడంబడికను ఏమాత్రం తిరుగోడ ప్రయత్నించరాదని, గుల్జారీ కమిషన్‌ను నియమించుట చాలా అక్రమమని ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు భంగపర్చుటకే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నవనీ, ఆంధ్రవాసులు సమైక్యంగా యీ కుట్రను భగ్నం చేయాలనీ కోరారు ఆంధ్రప్రభుత్వం కాలయాపన చేయకుండా సత్వరం శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను నిర్మించాలనీ తీర్మానించారు.

మాడుగుల

ప్రముఖ కాంగ్రెసువాది పద్దాది గోపాల భూపతిదేవకర్కి అధ్యక్షతను నదీజలాల దినోత్సవసభ జరిగినది పంచాయతీ అధ్యక్షులు శ్రీ పుటాదామారావు ప్రసంగించారు 1951 నదీజలాల ఒప్పందాన్ని మన్నించాలనీ, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను సత్వరం నిర్మించాలనీ తీర్మానించారు.

విజయరామరాజు పేట

విశాఖజిల్లా చోడవరం తాలూకా విజయరామరాజుపేట గ్రామంలో శ్రీ కర్రి వెంకటరెడ్డి అధ్యక్షతను సభజరిగినది మంచిభొట్ల నరసింహమూర్తి ప్రసంగించారు. అఖిలపక్ష కార్యాచరణ సమితి తీర్మానాన్ని యథాతథంగా ఆమోదిస్తూ తీర్మానించారు.

పిరవల్లి, పోతనపూడి అగ్రహారం ఈరెండు గ్రామాలలోనూ బహిరంగ సభలు జరుపబడెను. సభలకు గరికపాటి కొండదొర అధ్యక్షతవహించారు. రెండుసభల్లోనూ అఖిలపక్ష కార్యాచరణ సమితిచేసిన తీర్మానం ఆమోదించారు.

సమితి పర్యటన సమాప్తి

అఖిల పక్ష సమావేశ కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, కన్వీనర్ డా॥ ప్రకాశచంద్ర శతపతి, వై. బి. కృష్ణారావు వావిలాల గోపాల కృష్ణయ్య, మల్లెల శ్రీరామమూర్తి, ఇ భవానీప్రసాదులు పత్తెనవల్లి, మాదల, కనిగిరి ఒంగోలు, నంద్యాల, కర్నూలు, శ్రీశైలం, నదీజలాల సమస్యపై 29 జులై నుండి వారం రోజులు ప్రచార సభల్లో పాల్గొని కార్యక్రమాలు జయప్రదముగా ముగింపుకు వచ్చారు.

శ్రీ విశ్వనాథం కర్నూలు, నంద్యాల, ఒంగోలులలో న్యాయవాదులసమావేశాలలోను, రోటరీక్లబ్‌లోనూ, కృష్ణా గోదావరి నదీజలాల సమస్యపై ప్రసంగించారు.

విదర్భనుంచి పోటీ చేయటానికి చవాన్ నిరాకరణ

బొంబాయి, జులై 9

వచ్చే ఎన్నికలలో విదర్భ ఆందోళన సమితి అభ్యర్థికి వ్యతిరేకంగా విదర్భ ప్రాంతం నుంచి శాసనసభకు పోటీ చేయాలని విదర్భలోని మిత్రులు మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు అందజేసిన ఆహ్వానాన్ని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై బి చవాన్ ముఖ ఘర్షణగా తిరస్కరించారు.

లోక్‌సభలో శ్యాంప్రసాద్ చిత్రపటం

ఆవిష్కరించాలని జనసంఘ తీర్మానం

తేనాలి, జులై 10

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటాన్ని లోక్‌సభలో ఆవిష్కరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, స్థానిక జనసంఘం వారు ముఖర్జీ స్మారకోత్సవసభలో తీర్మానించారు. సభకు శ్రీ యల్. రామచంద్రరావు అధ్యక్షత వహించారు శ్రీ బి. రామాబాయులు, సి. వి. గోపాలస్వామి, యస్ కవి నాగయ్య, కొనగళ్ళ సుబ్బారావు ప్రసంగించారు

కార్యదర్శి మాణిక్యరావు వందన సమర్పణ చేశారు.

ఒరిస్సాలో మహానది వరద బీభత్సం

ఏ క్షణంలోనైనా పూరీ, కటక్ జిల్లాలు మునిగిపోయే ప్రమాదం

సురక్షిత ప్రాంతాలకు జేరుకోవలసిందిగా ప్రజలకు ముఖ్యమంత్రి హెచ్చరిక

భువనేశ్వర్ జులై 10

"కటక్ ఆనకట్టనూ డెల్టా పంటలనూ రక్షించడానికి మేము చేస్తున్న పాటన్నీ వ్యర్థమయాయి. ప్రకృతిని ఎదిరించటంలేక పరాజయాన్ని పొందాము ఈ సమయంలో కటక్, పూరీ జిల్లాలలోని నదీ తీరవాసులందరూ, తెలివారేలోగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవడం తప్పదు" అని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ హెచ్చరించారు.

రేడియోద్వారా వెలువడిన ఈ హెచ్చరికలో ఆయన ఇంకా ఇలా అన్నారు: కటక్ పురానికి దక్షిణదిశగా తగినంత కట్టుదిట్టంచేసినందున కటక్ నగరానికి ప్రమాదమేమీలేదనీ మహానది పొంగిపొర్లుతున్నందున కటక్‌కు ఉత్తరభాగం జలమయమయే పరిస్థితి కలగవచ్చునని అన్నారు.

హీరాకుడ్‌డామ్ ప్రధాన అంజనీరుతో ఈ ఉదయమే శ్రీ పట్నాయక్ సంప్రదింపులు జరిపి, దిని రిజర్వాయరు 630 అడుగులమేరకు ఉన్నదనీ, ఇప్పటికి 626 అడుగులు దాటిందనీ, గంటకు మూడడుగులు పెరుగుతున్నదనీ, ఈ పరిస్థితిలో మధ్యాహ్నం ఒంటిగంటకి ఇది ముంచు తేవచ్చుననీ, ఇప్పటికంటా పరదతగ్గుముఖం పట్టే మాదనలేదనీ తెలిపారు.

మహానది ఉపనదులు మరీ తీవ్రంగా ప్రవహిస్తున్నాయి. వర్షధారాపాతంగా కురుస్తూనే ఉన్నది. అమావాస్య దగ్గరలో ఉన్నందున సముద్రం నదీప్రవాహానికి బోటివ్యక్త ఎదురొస్తున్నది. అయినా విపరీత ప్రమాదమేమీలేదు. ముందు జాగ్రత్త కోసం హెచ్చరికచేస్తున్నాను.

హీరాకుడ్‌నిర్వహణాధికారులఅభిమతానికి విరుద్ధంగా, ముఖ్యమంత్రి ఉత్తర్వుల ప్రకారం రిజర్వాయర్ ద్వారాలన్నీ మూసేసి 96 లక్షల క్యూసెక్కుల నీటిని నిరోధించినా ప్రయోజనం లేకపోయింది. ఈ ఉదయం కొన్ని తెరిచారు, అయినా పట్టి పడే నీటిమంపు డామ్‌పైనుంచి ప్రవహించక తప్పదు.

తెల్ల ఉపనది మరీ విపరీతంగా పొంగుతున్నది, అయినా ఈ రాత్రికి కూడా ప్రమాదమేమీలేదు-అన్నారు.

నిన్న అరరాత్రి సంబల్‌పూర్, దుగ్పలి, హీరాకుడ్‌లలోని పల్లపు ప్రాంతాలు జలమయమయాయి ఈ ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరారు. వారికి సౌకర్యాలు కలిగించడానికి స్వచ్ఛంద బృందాలు పని చేస్తున్నాయి.

నగరాలలోని ప్రజలు పాఠశాలలో ప్రభుత్వ భవనాలలో తలదాచుకుంటున్నారు. వరద బాధితులకు ఆహార సరఫరాలు జరుగుతున్నాయి.

రాష్ట్ర గవర్నరు శ్రీ సత్యాంకర్ నేడే పూర్కిలానుండి వచ్చారు.

ప్రమాదానికభయపడి ప్రజలుఆస్తవ్యస్తమై పోరాదనీ, జాగ్రత్తగా రక్షణ ప్రాంతాలకు చేరుకోవాలనీ అన్నారు.

బాల, స్త్రీ, వృద్ధులను రక్షించడానికి ప్రభుత్వం ముందు శ్రద్ధ వహిస్తుందనీ, రేపటి నుంచి విమానాలమీద ఆహార పదార్థాల సరఫరా సాగుతుందనీ తెలిపారు.

అప్పుడే విశ్వమ బెంగాలు ప్రభుత్వం 500 టన్నుల ఆహారపొట్లాలను పంపుతున్నట్లుకూడా ఆయన ప్రకటించారు.

పురపాలక సంఘ సభ్యుని నిరాహారదీక్ష

అక్రమంగా పనివారిని తొలగించినందుకు నిరసనగా

వరంగలు, జులై 10

ఆజాంజాహి మిలులో గత వారం అక్రమంగా 270 మంది కార్మికులను పని నుండి తొలగించినందుకు నిరసనగా వరంగలుజిల్లా జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ కన్వీనర్, పురపాలక సంఘ సభ్యుడు అయిన శ్రీ మోటటి రామస్వామి మిలు కబ్ వద్ద నిన్న సాయంకాలం నుంచి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

1959 లో యజమానులకు కార్మికులకు మధ్య కుదిరిన ఒప్పందాన్ననుసరించి 3 నెలల క్రితమే 500 మందిని పనివారిని తొలగించారు ఈ ఒప్పందం ఏ ఏడు ఉండాలనే అనాడు నిర్ణయించు కొన్నారు.

మళ్లీ ఇప్పుడు 270 మందిని తొలగించడంతో ఆందోళన ప్రారంభమైంది అక్రమంగా పనివారిని తొలగించి నందుకు యాజమాన్యానికి యీ కార్మికులంతా కలిసి ఒక నివేదికను సమర్పించారు.

అనుభూతి భూమికగా కథారచన

శ్రీ దివాకర్ల ప్రసంగం

హైదరాబాద్ జులై 10

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో జరిగిన "కవిత్రయులు" కవుల సంస్కృతీకృత సమర్పణోత్సవ సభలో శ్రీ దివాకర్ల వెంకటావధాని మాటాడుతూ "పోతనగారి సాంఘిక దృక్పథం వారికున్న ఈ కవులవలన అనుభవం అధికంగా కనిపిస్తుంది. అందులో జీవితానుభవాలకు దేనికయినా అనుభూతి ముఖ్యం" అన్నారు.

అర్థకవులనూ పేర్కొంటూ నమోదిస్తూ వ్యాఖ్యానించారు

నవలకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతవహించారు.

శ్రీ పాంబళ్లపల్లి రావు తమ కృతిని మూసివేస్తూ ఆనందంగా కవులకు సమర్పించారు.

కవులవలనుకు దాగిఉన్న సంఘటనలను కొని కొద్దిగా వివరించారు.

కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసింది.

ది అనకాపల్లి కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్ (నెం. డబ్ల్యు/41)

తుమ్మపాల, అనకాపల్లి పి. ఓ, విశాఖపట్నం జిల్లా

వందదార, అన్ని స్పెసిఫికేషన్లకు సరిపోయే రెక్టిఫయిడ్ స్పిరిట్, డీనేచర్డ్ స్పిరిట్, మిథిలేటెడ్ స్పిరిట్, ఫ్రెంచ్‌పాలిష్, రోసిన్ పాలిష్, ఫార్మూటికల్ ప్రిపరేషన్లు (మెడిసినల్, టాయిలెట్, ప్రిపరేషన్లు) ఫినాయిల్, సోడాగ్యాస్ మొదలైన వాటిని తయారుచేయువారు. ఈ ప్రొడక్టులన్నీ వాటివాటి నిర్దిష్ట ప్రమాణాలను కలిగి ఉన్నవి. భారీఎత్తున ఇచ్చే ఆర్డరుకు ప్రత్యేక రేట్లు చార్జీ చేయబడును. ప్రసిద్ధిగాంచిన వ్యాపారస్తుల నుంచి డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు లేక ఏజంట్లుగా నియమించ బడటానికి దరఖాస్తులు తీసుకోబడును. వరతులు, నిబంధనలు, బ్యాంకు వివరాలతో దరఖాస్తులను 15.7.1961 తేది లోపున కార్యదర్శికి వంపవలెను

అమూల్ పాల అహారములో

ఏడు విటమినులు ఉన్నవి

మీ బిడ్డకు ప్రత్యేకతవుంది

.. అలాగే అమూల్ పసిపిల్లల పాల అహారం

ASP/ABF-16

'ఆస్ప్రో'

వేసుకోండి

ఒళ్లు నొప్పులనుండి

స్వస్థత పొందండి

స్వస్థత పొందండి!

పిప్పుపొప్పితో మరియు ఉత్తర ఒళ్ల నొప్పులతో ఎందుకు బాధపడతారు! 'ఆస్ప్రో' వేసుకోండి నొప్పులు పోయినట్లు మీకు తోస్తాయి మీకు అద్భుతముగా ఉపశమనము కలుగుతుంది కాని తరువాత కలిగే మందకొడితనము లేక నిద్రాణ ఉండదు.

'ఆస్ప్రో' నొప్పిని, తల నొప్పిని కొంపే మరియు ఫ్లూలను మరియు ఒళ్ల నొప్పులను పోగొట్టుతుంది.

మరల నిజముగా స్వస్థత పొందండి!



నిదర్శనము ఉచితం

కాస్సేపు పోగొట్టి, జ్వరమును తగ్గించే మందులను అమ్మరాదని వరకోరనుట అరికే కాత్తలాగ పనిచేయదు. ప్రత్యేక గుణములుగల ఒక మందును వాడ పత్రికా పంపించేను. అది నిమ్మరిల్ హాయిగా, బాగా మరియు పొపాసుగా ఉండుతుంది.—అదే 'ఆస్ప్రో'!

N నికొల్సన్‌వారి తయారీ

వెంటనే గుణము — కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!

ఆస్ప్రో చేకూర్చే ఆరోగ్యము పొందండి

హాయిగా - తాజాగా - హుషారుగా ఉండండి

AS-10-1961

'నేపాల్‌లో భారత వ్యతిరేక భావం తగ్గిపోయింది'

ఆర్థికశాఖ ఉపమంత్రి వివరణ

పాట్నా, జులై 10

నేపాలు మూతన ప్రభుత్వంలో దాట్మండులోభారతవ్యతిరేకభావాలు దాపు బాలావరకు అంతరించిపోయాయని నేపాలు ఆర్థికశాఖా ఉపమంత్రి డాక్టర్ నాగేశ్వర ప్రసాద్ సింగ్ నిన్న విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రాజు అధికారాన్ని స్వీకరించబోయేముందు. కొన్ని రాజకీయ పక్షాలు తమ సంకుచిత రాజకీయ లక్ష్యాలను సాధించుకొనేందుకు భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టాయన్నారు.

మాజీ ప్రధాని కోయిరాలాను, ఆయన మంత్రి మండలి సభ్యులను విడుదల చేసే అవకాశాలున్నాయా అని విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయమై తానేమీ చెప్పలేనని వారిని రాజు ఉత్తరువుల ప్రకారం ఆరెను చేశారని అన్నాడు ఇప్పుడు నేపాలు జైళ్లలో సరిగా వందమంది కూడా రాజకీయ ఖైదీలు లేరన్నారు.

పశ్చిమ బెంగాలులోని డార్జిలింగ్ జిల్లాలోని కొందరు నేపాలు నాయకులను బారాహకీం ఇటీవల కలుసుకొని, నేపాలులో డార్జిలింగ్ విలీనం కావాలని ఆందోళన చేసేందుకు కొంత డబ్బును పంపిపెట్టినట్టు పత్రికలలో వెలువడిన వార్తలను వారి దృష్టికితేగా, నేపాలు ప్రభుత్వానికి ఆ విషయమేమీ తెలియదనీ, వాకిం అలాచేసి ఉంటారనీ అన్నారు.

భారత-నేపాలుల మధ్య వత్తం బంధాలను నెలకొల్పేందుకు పత్రికలవారు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైలు పట్టాలుతప్పగా 24 మంది మృతి

బాంకాక్, జులై 10

ఇక్కడికి 4వందల మైళ్ళ దూరాన ఉత్తర లయాంలో ఎక్సుప్రెసు రైలు పట్టాలు తప్పిన కారణంగా కనీసం 24 మంది మరణించి ఉంటారనీ, 60 మంది తీవ్రంగా గాయపడి ఉంటారని రైల్వే అధికారు తెలుపుతున్నారు.

ఈ మరణించిన వారిలో లిగ్నైట్ మైనింగ్ ప్రాజెక్టులో పనిచేసే ఆమెరికా వారు ఎక్కువమంది ఉన్నారట

తుదుస్సంఘటన థాయ్ చరిత్రలోని అపూర్వ సంఘటనని అధికారు అన్నారు.

Printed by K. R. Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal L.M.E.E. for the Proprietors Editor: P. Nageshwara Rao.